వరసిద్ధి - తిరుపతి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



విలేకరులుకావలెను

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.

సెల్ : 9347993188




# నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయండి

● ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్







**నెల్లూరు,మే 22 (వార్తాప్రభ) :** భారతదేశానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 8, 9వ స్నాతకోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విక్రమసింహపురి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ కాన్వొకేషన్ లో ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశం గురించి మన దృష్టి మన సమాజం, సమాజం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలతో ఉన్నత విద్యా కోర్సుల వ్యూహాత్మక అమరికను పిలుస్తుందని, మా విద్యా కార్యక్రమాలు విద్యార్థులను విజ్ఞానంతో సన్నద్ధం చేయడం అత్యవసరం, మన దేశం యొక్క పురోగతి, అభివృద్ధికి తోడ్పడటానికి అవసరమైన నైపుణ్యాలు విలువలన్నారు. ఈ డిజిటల్ యుగంలో పోటీతత్వం, సంబంధితంగా ఉండాలంటే ఉన్నత విద్యా సంస్థలు సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు యొక్క డిజిటల్ పరివర్తనను తప్పనిసరిగా స్వీకరించాలని గవర్నర్ అన్నారు. పరిసరాల్లో సమృద్ధిగా ఉన్న సహజ వనరుల లభ్యతను ఉపయోగించుకోవడం ద్వారా సామాజిక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో విశ్వవిద్యాలయం ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను నిర్వహించగలిగిందని, దాని పరిశోధన కార్యక్రమాల ఫలితాలను పొరుగు గ్రామాలకు విస్తరించగలిగిందని గవర్నర్ చెప్పారు. వారి సమగ్ర అభివృద్ధికి, శ్రేయస్సుకు దోహదం చేస్తుందన్నారు. అత్యుత్తమ విజయాలు సాధించినందుకు గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పరిశోధనా స్కాలర్లు, బంగారు పతక గ్రహీతలను గవర్నర్ అభినందించారు. కరుణ, సమగ్రత, గౌరవాన్ని నొక్కి చెప్పే సాంప్రదాయ విలువలను స్వీకరించాలని కోరారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు కాలేజ్-టు-విలేజ్, ల్యాబ్ టు ల్యాండ్, సోషల్ అవేర్‌నెస్ ఇనిషియేటివ్‌లతో సహ ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమాల ద్వారా సమాజ సంక్షేమానికి విశ్వవిద్యాలయం నిబద్ధతను ఆయన అభినందించారు. అంతకుముందు ప్రొఫెసర్ జి.ఎం. విశ్వవిద్యాలయం వార్షిక నివేదికను ఉపకులపతి సుందరవల్లి సమర్పించారు. రక్షా మంత్రికి సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కీలక ప్రసంగం చేశారు. అపోలో హాస్పిటల్స్ ఈ ఎన్ టీ విభాగం సీనియర్ కన్సల్టెంట్, కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ కుమార్‌కు గౌరవ పురస్కారం లభించింది. తరువాత గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైస్ ఛాన్సలర్ విశ్వవిద్యాలయం తరపున జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి సాధించేలా కృషి

● తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**తిరుమల,మే 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వ సహకారంతో, ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధించేలా తన వంతు కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వసంత సత్కరించారు. శ్రీవారి జ్ఞాపికను అందజేశారు.. ఆలయం వెలుపల రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, త్వరలో ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయ నూతన ప్రభుత్వ సహకారంతో, ఉభయ రాష్ట్రాల్లో సమస్యల పరిష్కారానికి, ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అలాగే తిరుమలలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్యాణ మండపం, వసతి గృహం ఏర్పాటుకు, నూతన ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అనుకూలించి, రైతాంగం సస్యశ్యామలం కావాలని కోరారు.

# 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు





- ఏడేళ్ల వరకు శిక్ష పడే అవకాశం
- ఈవీఎంలో డేటా సేఫ్‌గా ఉంది
- డేటా భద్రంగా ఉండడం వల్లే రీపోలింగ్ నిర్వహించలేదు
- పోలింగ్ నాడు మాచర్లలో ఇలాంటివి 7 సంఘటనలు
- సీఈవో ముఖేశ్ కుమార్ మీనా

పోలింగ్ రోజున ఏపీలో మొత్తం 9 చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని, మాచర్లలో 7 ఘటనలు చోటుచేసుకున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. బుధ వారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలి ంచాం. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉంది. దీంతో కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామన్నారు. ఈ ఘటనకు సంబం ధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారు. 20న రెంటచి ంతల ఎస్ఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. మొదటి నిందితుడిగా పిన్నెల్లిని పేర్కొన్నారు. 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టారు. ఏడేళ్ల వరకూ శిక్షలు పడే అవకాశం ఉంది. ఆయనను అరెస్టు చేయడా నికి పోలీసు బృందాలు వెళ్లాయి. మిగతా చోట్ల కూడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నాం. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదు.




**అమరావతి,మే 22 (వార్తాప్రభ) :** ఈ ఘటన నమోదైన సమయంలో ఈసీ ఆదేశాలతో బదిలీలు జరిగాయని, ఈవీఎం ధ్వంసం ఘటనలో మేమేమీ దాచిపెట్టలేదన్నారు. ఘటన జరిగిన మరుసటి రోజే ఆధారాలను పోలీసులకు అప్పగించామ ని సీఈవో స్పష్టం చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను సిగ్గుమాలిన చర్యగా ఈసీ పేర్కొంది. ఇలాంటి ఘటనలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో వైఫల్యంగా ఈసీ దీనిని గుర్తించిందని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు.

**ఈవీఎంలో డేటా సేఫ్ :** ఏపీలోని మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వంసం చేసిన ఈవీఎంలో డేటా సేఫ్‌గా ఉందని సీఈఓ ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. డేటా భద్రంగా ఉండడం వల్లే రీపోలింగ్ నిర్వహించలేదని వివరించారు. పోలింగ్ నాడు మాచర్లలో ఇలాంటివి 7 సంఘటనలు జరిగాయని వెల్లడించారు. అందులో కొందరు ఈవీఎంలను ధ్వంసం చేసినట్లు వెబ్‌కాస్టింగ్‌లో గుర్తించామని అన్నారు. ఈ కేసులో ఇంకా కొందరిని గుర్తించాల్సి ఉందని సీఈఓ తెలిపారు. ధ్వంసం ఘటనలపై విచారణ ప్రారంభించామని చెప్పిన ఆయన సిట్‌కు పోలీసులు అన్ని వివరాలు అందించారన్నారు. 20వ తేదీన రెంటచింతల కోర్టులో ఎస్ఐ మెమో దాఖలు చేయడంతో పాటు మొదటి నిందితుడిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పేర్కొనడం జరిగిందన్నారు. పది సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టినట్లు సీఈఓ వెల్లడించారు. దీంతో ఆయనకు ఏడేళ్ల వరకు శిక్ష పడే అవకాశం ఉందన్నారు..

**ఈవీఎం విధ్వంసం కేసులో పోలీసుల అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి?**

ఈవీఎంను ధ్వంసం చేసి, హింసాత్మక ఘటనలకు పాల్పడిన కేసులో మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇస్నాపూర్ లోకేషన్ గురించి మాచర్ల పోలీసులు పటాన్‌చెరు పోలీసుల సహకారం తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకోగలిగినట్టు సమచారం. పిన్నెల్లి అరెస్టుపై ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. పోలింగ్ రోజు మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎంను ధ్వంసం చేసిన ఎమ్మెల్యేపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి, ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదయ్యాయి. ఈనెల 20నే పిన్నెల్లిపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

# మంచి చేశాం.. చెప్పుకోలేకపోయాం.. అందుకే ఓడిపోయాం.. కెటిఆర్




**హైదరాబాద్, మే 22 (వార్తాప్రభ) :** తమ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ -నల్లగొండ -ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగిస్తూ, రైతు రుణమాఫీ విషయంలో ఒకసారి నమ్మినందుకు రైతాంగాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. ఇప్పుడు ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు మాఫీ చేస్తామంటూ మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ నమ్మితే మోసపోవడం తప్పదని, అప్పుడు తప్పు కాంగ్రెస్ వాళ్లది కాదు, వాళ్ల హామీలను నమ్మిన మనదేనని చెప్పారు. ఆరు నెలల కిందట రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందనేది జాగ్రత్తగా గమనించాలంటూ రాష్ట్ర యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆరు నెలల పాలనలోనే రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని గుర్తించాలని సూచించారు. 'రైతు భరోసా పేరుతో ఇస్తామన్న రూ. 15 వేలు ఇచ్చారా.. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. చేశారా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. తనకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. ఒకసారి మోసపోతే అది మోసపోయిన వారి తప్పుకాదని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, రెండోసారి కూడా మోసపోతే మాత్రం తప్పు మోసపోయిన వారిదేనని తేల్చిచెప్పారు.

# సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావుకు 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్,మే 22 (వార్తాప్రభ) :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ టి.ఎస్.ఉమామహేశ్వరరావును అరెస్టు చేసిన అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని ఏసీపీ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 చోట్ల ఏకకాలంలో మరిన్ని బఅందాలు సోదాలు జరిపాయి. ఉమామహేశ్వరరావు సోదరుడితోపాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఇవి కొనసాగాయి. సోదాల్లో భారీగా రూ.500 నోట్ల కట్టలను, ఆభరణాలను, 17 ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తుల పత్రాలను గుర్తించారు. ఇప్పటివరకు విశ్లేషించిన సమాచారం మేరకు ఆదాయానికి మించిన ఆస్తుల విలువ రూ.3.46 కోట్ల వరకు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రెట్టింపు ఉంటుందని భావిస్తున్నారు.

# పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు పుస్తకాలు

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



**గుంటూరు,మే 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జూన్ 12న పాఠశాలలు తెరిచే నాటికి పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలతో పాటు,ఏకరూప దుస్తులు, బ్యాగులు వంటివన్నీవిద్యార్థులకు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. 2024-25 విద్యా సంవత్సర సన్నాహక ఏర్పాట్లపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖ తీసుకుంటున్న సన్నాహక చర్యలను సమీక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు,బ్యాగులు,బూట్లు వంటి సకాలంలో అందించేలా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ఎన్ని పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు వంటివి సమకూర్చింది ఇంకా సమకూర్చుకోవాల్సిన వాటిపై సమీక్షిస్తూ ప్రతి రోజు ప్రత్యేకంగా మానిటర్ చేసి సకాలంలో అవి మండల స్టాకు పాయింట్లు తద్వారా పాఠశాలల వారీగా విద్యార్థులకు అందేలా చూడాలని సిఎస్ ఆదేశించారు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అలాగే పాఠశాలల్లో నాడు-నేడు కింద చేపట్టిన పనుల ప్రగతిని,మధ్యాహ్న భోజన వసతి తదితర అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రానున్న విద్యా సంవత్సరానికి తీసుకుంటున్న సన్నాహక ఏర్పాట్లను వివరించారు. జూన్ 12న పాఠశాలలను పున:ప్రారంభించడం జరుగుతుందని జూన్ 10 లోగా విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే 82 శాతం పుస్తకాల ప్రచురణ పూర్తయి మండల స్టాకు పాయింట్లకు చేరాయని వివరించారు. రానున్న విద్యా సంవత్సరంలో 1నుండి 10 వరకూ బైలింగ్యువల్ పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి 1నుండి 10 వరకూ మొత్తం 70 లక్షల 42వేల 12 మంది విద్యార్థులను ఎన్రోల్ చేయగా వారిలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 36 లక్షల 54 వేల 539 మంది విద్యార్థులను ఎన్రోల్ చేయడం జరిగిందని వివరించారు. పాఠశాల విద్యా మౌలిక సదుపాయాల గురించి కమీషనర్ కె.భాస్కర్ వివరిస్తూ నాడు నేడు ఫేజ్-2 కింద 7వేల 29 కోట్ల రూ.లతో వివిధ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ తో కూడిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సౌకర్యం,ఫర్నిచర్,పెయింటింగ్లు,ఆయా పాఠశాలలకు మరమ్మత్తులు, గ్రీన్ చాక్ బోర్డులు, అదనపు తరగతుల నిర్మాణం,ప్రహరీ గోడల నిర్మాణం, కిచెన్ షెడ్లు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం వంటివి ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో మధ్యాహ్న భోజన పథకం అమలు సన్నాహక ఏర్పాట్లపై ఆ పథకం డైరెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ వివరిస్తూ పౌర సరఫరాల శాఖ ద్వారా బియ్యం, రాగులు, జొన్న వంటివి సమకూర్చుకునేందుకు ఇండెంట్ పెట్టామని తెలిపారు. అలాగే చిక్కి, కోడి గ్రుడ్లు వంటివి సకాలంలో సమకూర్చుకునే ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎపిఎస్డి శ్రీనివాసరావు, పలువురు విద్యాశాఖ డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జన్మభూమి రైలుకు తప్పిన ముప్పు.. విశాఖ స్టేషన్ లో విడిపోయిన ఏసి బోగీలు



**విశాఖ,మే 22 (వార్తాప్రభ) :** ఏపీలో ఓ సూపర్ ఫాస్ట్ రైలుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. విశాఖ -విజయవాడ జన్మభూమి సూపర్‌ఫాస్ట్ విశాఖలోనే నిలిచిపోయింది. విశాఖపట్నం నేటి ఉదయం 6 గంటల 20 నిమిషాలకు రైలు బయల్దేరింది. కాగా బయల్దేరిన 2 నిమిషాలకే ఏసీ బోగీ లింక్ తెగిపోయింది. 2 బోగీలను స్టేషన్‌లోనే వదిలి జన్మభూమి సూపర్ ఫాస్ట్ ముందుకెళ్లింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది రైలును విశాఖ స్టేషన్‌కు తిరిగి తీసుకొచ్చారు. సాంకేతిక సమస్యతో 2 బోగీలు రైలు నుంచి విడిపోయినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆ సమస్యను పరిష్కరించిన తర్వాత మూడు గంటల ఆలస్యంతో రైలు బయలుదేరింది. కాగా, రైలు ఆలస్యంతో ప్రయాణికులు 2-3 గంటలు స్టేషన్‌లోనే ఇబ్బందులు పడ్డారు. . తమ గమ్యస్థానానికి అనుకున్న సమయానికి చేరలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

## పోలీస్ వారి ప్రకటన

అల్లాడి వర ప్రసాద్, తండ్రి - లేట్ శిఖామణి, 37 సం.లు
కులం - SC - మాల, R/o. గొల్లపల్లి గ్రామం,
నూజివీడు మండలం.

అను మీరు CR.No. 161/2011 U/S 420, 409 R/W 511 IPC OF NUZVID RURAL P.S. Vide CC-207/2014 on the file of HONOROUBLE JUDICIAL MAGISTRATE OF 1ST CLASS MAGISTRATE COURT, NUZVID కేసులో ముద్దాయిగా వుండి కోర్ట్‌నకు హాజరు కానందున కోర్ట్ వారు మీ మీద నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి వున్నారు. మీరు ఎక్కడ ఉంటున్నది తెలియనందున జామీను దారులకు నోటీసులు జారీ చేసి అనంతరం ది. 14-05-2024న U/S 82 CRPC ప్రొసీడింగ్స్ ఆర్డర్ HONOROUBLE JUDICIAL MAGISTRATE OF 1ST CLASS MAGISTRATE COURT, NUZVID వారు జారీ చేసి యున్నారు. ఇందు మూలంగా మీకు తెలియ చేయునది ఏమనగా ది. 28-06-2024 లోపు HONOROUBLE JUDICIAL MAGISTRATE OF 1ST CLASS MAGISTRATE COURT, NUZVID కోర్ట్ వారి వద్ద హాజరు అయి సమాధానం చెప్పుకోవలసిందిగా తెలియచేయడమైనది. అట్లు హాజరు కాని యెడల కోర్ట్ వారు ప్రకటించిన నేరస్తుడిగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేస్తారు అని తెలియచేయడమైనది.

SUB INSPECTOR OF POLICE
NUZVID RURAL P.S.
ELURU DISTRICT.
PH. No. 9440796440.

## వార్తాప్రభ - పంచాంగం

**గురువారము, మే 23, 2024**

**రాహుకాలం** - 13:51 నుండి 15:29 వ

**యమగండం** - 05:42 నుండి 07:20 వరకు

**అమృత ఘడియలు** - 23:22 నుండి 01:02, మే 24 వరకు

**దుర్ముహూర్తం** - 09:51 నుండి 10:42 వరకు

**తిథి** - పౌర్ణమి 19:23 వరకు

**నక్షత్రం** - విశాఖ 09:14 వరకు



## వార్తాప్రభ - రాశిఫలాలు




జ్యోతిష్యశాస్త్రం ప్రకారం రోజున చంద్రుడు వృశ్చిక రాశిలో సంచారం చేయనున్నాడు. ఈరోజు ద్వాదశ రాశులపై స్వాతి, విశాఖ నక్షత్రాల ప్రభావం ఉంటుంది. ఇదే సమయంలో సంప్తక యోగం ఏర్పడనుంది. ఈ శుభ యోగం వల్ల వ్యాపారులకు భారీ లాభాలు వచ్చే అవకాశాలున్నాయి. మీ ఆదాయం పెరుగుతుంది. మరికొందరికి తమకు రావాల్సిన డబ్బులన్నీ నిలిచిపోయే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు అదృష్టం రానుంది. 12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు లాభదాయకంగా ఉంటుంది. పెండింగులో ఉన్న మీ పనులన్నీ పూర్తవుతాయి. ఈరోజు మీకు చాలా బిజీగా ఉంటుంది. మీరు చాలా జాగ్రత్తగా పని చేయాలి. ఇలా చేయడం వల్ల మీలో ఆత్మవిశ్వాసం పెరిగి, మీ పనులన్నీ పూర్తవుతాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు ..**ఈ రాశి వారికి ఈరోజు తాము చేసే పనిలో పురోగతి లభిస్తుంది. పెండింగులో ఉన్న మీ పనులన్నీ పూర్తవుతాయి. సమాజంలో మీ కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. ఉద్యోగులకు కార్యాలయంలో పని చేసేందుకు మంచి వాతావరణం ఉంటుంది. వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. సమాజంలో మీ పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా విజయవంతంగా ఉంటుంది. మీ సంపద పెరిగే అవకాశం ఉంది. మీ కెరీర్లో ప్రత్యేక అవకాశాలను పొందుతారు. అతిథుల రాకతో మీ పని పెరుగుతుంది. మీ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. మీ పనులన్నీ సకాలంలో పూర్తవుతాయి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కెరీర్ పరంగా మంచి పురోగతి సాధిస్తారు. మీ ఆస్తి పెరిగే అవకాశం ఉంది. మీ ఖర్చులు కూడా పెరగొచ్చు. మీ మనసులో సంతోషంగా ఉంటుంది. మీ కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం ఉంటుంది. మీ వ్యక్తిగత జీవితంలో వినోదం, ఆనందకరమైన వాతావరణం ఉంటుంది. ఈ కాలంలో పెండింగులో ఉన్న కొన్ని పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు. అందులో మంచి విజయం సాధించొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు శుభప్రదంగా ఉంటుంది. వ్యాపారులు మంచి లాభాలను పొందుతారు. మీరు చాలా విషయాల్లో లక్కీగా ఉంటారు. మీ గురువుల నుంచి మంచి ప్రయోజనం పొందుతారు. మీ పని స్థలాన్ని మార్చడం వల్ల మంచి లాభాలొస్తాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. ఈరోజు మీరు చేసే ప్రయత్నాలన్నింట్లో విజయం సాధిస్తారు. మీ పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. ఉద్యోగులు, వ్యాపారులు ఈరోజు ప్రశాంతంగా ఉండాలి. మీ పనులపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా సంతోషంగా ఉంటుంది. మీ కోరికలన్నీ నెరవేరే అవకాశం ఉంది. మీరు అనేక రంగాల్లో ప్రయోజనాలు పొందుతారు. మీ ప్రణాళికలన్నీ విజయవంతమవుతాయి. ఈరోజు మీరు పాత స్నేహితుడిని కలిసే అవకాశం ఉంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా గౌరవ ప్రదంగా ఉంటుంది. మీకు చాలా విజయవంతంగా ఉంటుంది. మీకు సంబంధించిన కొన్ని ప్రత్యేక ప్రణాళికలన్నీ పూర్తవుతాయి. మీరు నిపుణుల సలహా నుంచి ప్రయోజనం పొందుతారు. భవిష్యత్తులో ఇది మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కెరీర్ పరంగా మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. మీరు అనేక రంగాల్లో విజయం సాధించొచ్చు. ఈరోజు మీకు అకస్మాత్తుగా పెద్ద మొత్తంలో డబ్బు పొందొచ్చు. మీ పెండింగ్ పనులు పూర్తయినప్పుడు చాలా సంతోషంగా ఉంటారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కెరీర్ పరంగా మంచి లాభాలను సాధిస్తారు. మీరు చేసే పనిలో చాలా బిజీగా ఉంటారు. వ్యాపారులు వాణిజ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. ఈ మధ్యాహ్నం వరకు మీకు లాభాలొచ్చే అవకాశాలున్నాయి. మీ పనిలో జాగ్రత్తగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు గౌరవ ప్రదంగా ఉంటుంది. మీ పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. మీ కుటుంబ సభ్యులతో మీరు ఎక్కువ సమయం గడుపుతారు. మీ సంపద పెరిగే అవకాశాలున్నాయి. మీ శత్రువులు మీకు ఎలాంటి హాని చేయలేరు. మీరు ప్రతిచోటా విజయంతో సంతోషంగా ఉంటారు. మీ జీవితంలో శుభ ఫలితాలొస్తాయి.

**మీన రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. మీ వ్యాపారం బాగా జరుగుతుంది. మీ మనసుకు సంబంధించిన పనులన్నీ పూర్తవుతాయి. మీ ఇంట్లో శుభకార్యాలు నిర్వహించినప్పుడు మీరు సంతోషంగా ఉంటారు. మీకు మతపరమైన కార్యకలాపాలపై ఆసక్తి పెరగడం వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు.

# అభివృద్ధి పథంలో కృష్ణా మిల్క్ యూనియన్

**● ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న చైర్మన్ చలసాని**

**పెడన,మే 22 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ గా చలసాని ఆంజనేయులు పదవీ బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రంలో జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు అర్జా వెంకట నగేష్ లు కేక్ కట్ చేసి వివిధ సంఘాల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ చలసాని ఆంజనేయులు వచ్చిన తరువాత ఈ ఐదు సంవత్సరాల కాలంలో 54 రూపాయలు ఉన్న పాల సేకరణ ధరను పలు దఫాలుగా 80 రూపాయలు చేయుట జరిగినది అనిఅన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో బోనస్ రూపేణ 250 కోట్ల రూపాయలు చెల్లింపు జరిగినది అని చెప్పారు. వార్షిక టర్నోవర్ 712 కోట్లనుండి 1196 కోట్లకు పెంచుట జరిగినది అనివివరించారు. కొత్తగా పాల ఉత్పత్తుల భవనం ప్రారంభించుట అదేవిధంగా వీరవల్లి నందు నూతన పాల ఫ్యాక్టరీలను సకాలంలో ప్రారంభించుట జరిగినది అని తెలిపారు . అర్జా వెంకట నగేష్ మాట్లాడుతూ పాడి రైతు సంక్షేమంలో భాగంగా క్షీరబందు ద్వారా 8 కోట్ల ఖర్చుతో 1543 మరణించిన పాడి రైతు కుటుంబాలకు ఆసరాగా రూ 50 వేలు ఇవ్వడం జరిగిందని ఐదు కోట్ల ఖర్చుతో 2266 పాడి రైతు కుటుంబాల్లో వివాహం సందర్భంగా సమితి ఆశీర్వాదం 20 వేలు రూపాయల విలువగల బంగారు నాణెం ఇవ్వడం నాలుగు కోట్ల ఖర్చుతో పశు జాతి అభివృద్ధికి మేలు జాతి వీర్యం సరఫరా చేయటం జరిగిందన్నారు. 11 కోట్ల ఖర్చుతో పాడి పశువుల అత్యవసర వైద్య సదుపాయం అందించడం వంటి ఎన్నో బృహత్తర కార్యక్రమాలు నిర్వహించి చలసాని యూనియన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తోట సత్యనారాయణ ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు వివిధ పాల సంఘాల అధ్యక్షులు సూపర్వైజర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోదసి పర్యాటకుడు గోపిచంద్ ను అభినందించిన అచార్య యార్లగడ్డ

**● ఎన్ టి ఆర్ స్మారక వంద రూపాయల నాణెం బహుకరణ**



**విజయవాడ, మే 22 (వార్తాప్రభ) :** దిగ్విజయంగా రోదసియాత్ర పూర్తి చేసుకున్న తెలుగు తేజం గోపీచంద్ తోటకూరను మాజీ రాజ్య సభ సభ్యుడు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అభినందించారు. విశ్వ హిందీ పరిషత్తు అధ్యక్షుని హోదాలో అంతర్జాతీయంగా హిందీ భాష అభివృద్ధి కోసం వివిధ దేశాలలో పర్యటిస్తున్న యార్లగడ్డ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. బుధవారం యుఎస్ఎ లోని గోపిచంద్ నివాసానికి వెళ్లిన లక్ష్మి ప్రసాద్ భారత తొలి అంతరిక్ష పర్యటకుడిగా చరిత్ర సృష్టించారని అభినందించారు. రాకేశ్ శర్మ తర్వాత రోదసియాత్ర చేసిన రెండో భారతీయుడిగా, తొలి తెలుగు వ్యక్తిగా గుర్తింపు సాధించటం చిన్న విషయం కాదన్నారు. ఈ సందర్భంగా తెలుగు వారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు స్మారకార్ధం భారత ప్రభుత్వం విడుదల చేసిన వంద రూపాయల నాణాన్ని గోపిచంద్ కు అచార్య యార్లగడ్డ బహుకరించారు. అత్యంత విలువైన బహుమతిని అందుకోవటం పట్ల తోటకూర ఆనందం వ్యక్తం చేసారు.

# ప్రకృతి రక్షణతో జీవవైవిధ్య పరిరక్షణ సాధ్యం

**● జి.నాగమణి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ**






**కాకినాడ,మే 22 (వార్తాప్రభ) :** ప్రకృతి రక్షణతోనే జీవవైవిధ్య పరిరక్షణసాధ్యమని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో ఈ నెల 19న పి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా స్థాయి పర్యావరణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బుధవారం నాడు శాఖ గ్రంథాలయం,గాంధీనగర్ (వివేకానంద పార్కు)నందు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేసారు. వివిధ కేటగిరిలలో 62 మంది విజేతలను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి మాట్లాడుతూ జీవజాతుల్లో ఉత్కృష్టమైనది మానవజన్మ అని మిగిలిన జీవరాశులను పోషించవలసిన , రక్షించి కాపాడవలసిన బాధ్యత మానవునిదేనని,ఎందుకంటే ప్రకృతి అతనికి ప్రత్యేకమైన విచక్షణ జ్ఞానం ఒసగిందన్నరు. వారసత్వ సంపదలైన వృక్షాలు, జంతువులు,పవిత్రవనాలు, జలాశయాలు ఔషధ మొక్కల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోటరి ఇంటరెక్ట్ క్లబ్ చైర్మన్ పి.వి. సుబ్బారావు మాట్లాడుతూ కనుమరుగవుతున్న జీవజాతుల రక్షణకు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ఒక బృహత్తర కార్యక్రమంగా చేపట్టాలన్నరు. ఎలక్షన్ లో నెగ్గిన ప్రతి శాసన సభ్యుడు,పార్లమెంటు సభ్యులు కనీసం లక్ష మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని విజప్తి చేసారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక మొక్కనాటి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. గ్రంధాలయ పరిపాలనాధికారి ములంపాక శ్రీనివాసరావు మాట్లడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన జీవన శైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విజేతలకు బహుమతులు అందించారు. పప్పెట్రి శిక్షకులు పిల్లి. గోవిందరాజులు పర్యవరణంపై పప్పెట్రీ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలికులు వి.ఎస్.వి.రమణమూర్తి, గణిత అవధాని పి.రవిశంకర్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీగా మారనున్న టీఎస్ఆర్టీసీ..



**హైదరాబాద్,మే 22 (వార్తాప్రభ) :** టీఎస్ ఆర్టీసీని త్వరలో టీజీఎస్ఆర్టీసీగా మార్చనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. త్వరలో లోగోలో మార్పులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక నుంచి బస్సులను టీజీ సిరీస్తో రిజిస్ట్రేషన్ చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి ప్రభుత్వం టీఎస్ఆర్టీసీగా పేరు మార్చింది. అయితే ఉద్యమం సమయంలో టీజీని తెలంగాణవాదులు, ప్రజలు ఉపయోగించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వచ్చాక టీఎస్ను టీజీగా మార్చుతామని ప్రకటించింది. రాష్ట్రంలో టీజీ అమలుకు కేంద్రం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వగా, అన్ని ప్రభుత్వ సంస్థల పేర్లలో 'టీఎస్'కు బదులు 'టీజీ'ని ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రశాంత వాతావరణంకు సహకరించాలి

**● కేసు నమోదు చేస్తే కష్టాలే ● జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**కాకినాడ,మే 22 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంతో పాటు జిల్లాలో ప్రశాంత వాతావరణంకు సహకరించాలని ఒకవేళ కేసులు గనక నమోదవుతే వారికి మరిన్ని కష్టాలు ప్రారంభమవుతాయని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అన్నారు. కాకినాడ నగరంతో పాటు జిల్లాలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉందని అందువల్ల ప్రజలు గుంపులుగా గుమ్మిగూడ వద్దని కోరారు. బుధవారం కాకినాడ సూర్య కళామందిరంలో వివిధ రాజకీయ పక్షాలు, కాకినాడ నగర ప్రజలకు ఎన్నికల నియమావళిపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని అంతవరకు ఎవరూ కూడా ఎటువంటి దాడులు, కవ్వింపు చర్యలు, దౌర్జన్యాలకు పాల్పడవద్దని అలాగే సంబరాలు చేసుకొని ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కేసు కనుక తాము నమోదు చేస్తే వారికి మరిన్ని కష్టాలు మొదలవుతాయని ఆ తర్వాత తమ చేతుల్లో ఏమీ ఉండదంటూ చెప్పారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కేసులు నమోదవుతే వాటిని చాలా సీరియస్గా పరిగణిస్తుందని అందువల్ల ఎన్నికల కోసం స్నేహితులను ఇతర పరిచయస్తులను దూరం చేసుకోవద్దన్నారు. ఎవరు గెలిచినా కాకినాడ ప్రజలు ఇచ్చిన తీర్పుగానే కట్టుబడి ఉండి ఆనందం వ్యక్తం చేయాలని సూచించారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో మంచి స్నేహితులు మాదిరిగా కలిసి ఉండాలని ఎస్పి హితవు పలికారు. హద్దు మీరితే కేసులు నమోదు చేస్తామని వాటి వల్ల ముందు కాలంలో సమస్య తీవ్రంగా ఉంటుందని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి కె హనుమంతరావు వివిధ పోలీస్ స్టేషనులకు చెందిన సిఐలు, ఎస్సైలు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు పై పూర్తి అవగాహన ఉండాలి - ఆర్ ఓ పి.సంపత్ కుమార్

**● తహశీల్దార్ కార్యాలయంలో ఏఆర్వోల కు ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమం**

**మైలవరం,మే 22 (వార్తాప్రభ) :** ఓట్ల లెక్కింపు పై ఏఆర్వోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రిటర్నింగ్ ఆఫీసరు మరియు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. మైలవరం తహశీల్దార్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపుకు సంబందించి ఏఆర్వోలు, ఇతర సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి సంపత్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీకి 12, పార్లమెంటుకు 17 టేబుళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఏ విధంగా కౌంటింగ్ చేయాలి,ఏ విధముగా విధులు సమర్ధ వంతముగా నిర్వహించాలో దిశా నిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్లను లెక్కిస్తారన్నారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ప్రీకౌంటింగ్లో వ్యాలిడ్, ఇన్వాలిడ్ ఓట్లు ఎలా వేరు చేయాలో వివరించారు. లెక్కింపునకు సంబంధించి సూచనలను ఏఆర్వోలు తప్పక చదవాలన్నారు. జూన్ 4వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏఆర్వోలు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్ ఓ సంపత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, మైలవరం నియోజకవర్గ ఏఆర్వోలు పాల్గొన్నారు.



# ఆపదలో ఆదుకున్న చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం



**కాకినాడ,మే 22 (వార్తాప్రభ) :** హైదరాబాద్ ఫిలిం నగర్ లో నివసిస్తున్న చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం సభ్యుడు శీలం నాగూరు మీరా సాహెబ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, అది తెలిసిన చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం సభ్యులు శీలం నాగూరు మీరా సాహెబ్ ను ఆయన ఇంటి దగ్గర పరామర్శించి ప్రెసిడెంట్ చింతపల్లి వెంకటేశ్వరరావు మరియు సలహా దారుడు కుడుపూడి గోవిందరావు చేతులు మీదుగా 10000 రూపాయలు సహాయం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి వెంకటేశ్వరరావు ప్రెసిడెంట్ చిట్టూరి రామకృష్ణ. వైస్ ప్రెసిడెంట్ శీలం శ్రీనివాస్ రావు జనరల్ సెక్రటరీ శీలం ప్రకాష్ రావు జాయింట్ సెక్రటరీ కుడుపూడి గోవిందరావు ప్రధాన సలహా దారుడు గుత్తుల ఏడుకొండలు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# దోస్త్ ని కాపాడబోయి... రెండు చేతులు కోల్పోయి...

**● మంగళగిరి రోటరీ క్లబ్ చేయూతనిచ్చి...**









**మంగళగిరి,మే 22 (వార్తాప్రభ) :** మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వీస్ ప్రాజెక్టు మంగళకరం 2024 జెమ్ ఎంకె 1 హాండ్స్ ...కృత్రిమ చేతుల ఉచిత పంపిణీలో భాగంగా రెండో రోజు మంగళవారం 32 మంది దివ్యాంగ లబ్ధిదారులకు జర్మనీ నుంచి విచ్చేసిన క్రిస్ గల్లి నిపుణుల బృందం కృత్రిమ చేతులను అమర్చింది. వారం రోజులపాటు జరిగే ఈ శిబిరంలో సుమారు 300 మంది దివ్యాంగుల కు కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ చేసేందుకు మంగళగిరి రోటరీ క్లబ్ ఏర్పాట్లు చేసింది. రెండో రోజు మంగళవారం వచ్చిన 32 మంది దివ్యాంగ లబ్ధిదారుల విషాధ ఘటనలు తెలుసుకుంటుంటే రోటరీ ప్రతినిధుల హృదయాలు బరువెక్కాయి. దివ్యాంగ లబ్ధిదారుల్లో తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారి కుమారుడు... 13 సంవత్స రాలు ఉంటాయి. ఆ బాలు డు రెండు చేతులు కోల్పో యిన నాటి విషాధ ఘటన రోటరీ ప్రతినిధు లను కలచివేసింది. మండల కేంద్రం పరిగి వివేకానంద విగ్రహం సెంటర్లో మహమ్మద్ రఫీఖ్ పాషా పండ్ల వ్యాపారం చేస్తుంటారు. పాషా, రేష్మా బేగం దంపతులకు నలుగురు సంతానం. ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు దివ్యాంగ బాలుడు మూడో సంతానం. ప్రస్తుతం ఎనిమిదో తరగతికి వచ్చాడు. ఆ బాలుడు రెండు చేతులు కోల్పోయిన దుర్ఘటనను తలుచుకుంటేనే గుండెలు బరువెక్కాయి. 2019 డిసెంబర్ 8వ తేదీ ఆ చిన్నారి జీవితంలో అత్యంత దురదృష్టకరమైన రోజు. ఆ రోజు సాయంత్రం తోటి స్నేహితుడు జహీర్ తో కలిసి తమ ఇంటి వద్ద పతంగులు ఎగరవేస్తున్నారు. ఈ క్రమంలో 11 కెవి హైటెన్షన్ వైర్ కు పతంగ్ చిక్కుకుంది. మూడంతస్తుల బిల్డింగ్ ఎక్కిన వీరిలో జహీర్ ఇనపరాడ్డుతో గాలిపటాన్ని తీయబోయి తీవ్ర విద్యుత్ షాక్ కు గురయ్యాడు. తన స్నేహితుడు ప్రమాదంలో ఉన్నాడని ఏమాత్రం ఆలోచించకుండా షమీ అతన్ని కాపాడబోయి తను కూడా తీవ్ర విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఈ దుర్ఘటనలో జహీర్ ప్రాణాలు కోల్పోగా షమీ కోమాలోకి వెళ్లాడు. 22 రోజుల తర్వాత తేరుకోగలిగినా రెండు చేతులు కోల్పోయి అచేతునుడయ్యాడు షమీ. తల్లిదండ్రులు పాషా రేష్మ బేగం తమ బిడ్డకు వచ్చిన కష్టాన్ని తలుచుకొని కుమిలిపోయారు. ఈ విషాద ఘటన నుంచి తేరుకోవ టానికి ఆ కుటుంబానికి చాన్నాళ్లు పట్టింది. దివ్యాంగ బిడ్డ ఏమాత్రం కృంగిపోకుండా అండగా నిలిచి చదువు కొనసాగించారు. ఈ క్రమంలో మంగళగిరి రోటరీ క్లబ్ చేపట్టిన కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ గురించి సమాచారం తెలుసుకొని నమోదు చేసుకున్న రఫిక్ పాషా తన కుమారుని వెంటబెట్టుకొని మంగళగిరి విచ్చేశారు. చిన్నారి షమీ రెండు చేతులు కోల్పోయిన వైనం తెలుసుకొని చలించిన రోటరీ ప్రతినిధులు రెండు కృత్రిమ చేతులను ఉచితంగా అందజేసింది. ఎంతో ఓపికగా జర్మనీ నిపుణుల బృందం ఆ దివ్యాంగ చిన్నారికి రెండు కృత్రిమ చేతుల ను అమర్చి... వివరించి చెప్పారు. తమ బిడ్డకు చేయూత లభించిందని ఆ కన్నతండ్రి సంతోషం వ్యక్తం చేస్తూ.. మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులకు, జర్మనీ నిపుణుల బృందానికి తండ్రి, కొడుకులు ధన్యవాదాలు తెలిపి.. సాయంత్రం వేళ స్వస్థలానికి బయలుదేరారు. రేపటి ఉషోదయం వెలుగులను మనసారా ఆస్వాదించేందుకు.. మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధుల వద్ద సెలవు తీసుకున్నారు.

# ఎడిటోరియల్

## ఈ కాషాయం నేతల ఫ్యూచరేంటి ?

ఏపీ బీజేపీలో గత అయిదారేళ్ళుగా ఒక లెక్కలో హవా చలాయించిన ముగ్గురు సీనియర్ నేతలు ఇపుడు సైలెంట్ అయిపోయారు. ఏపీలో ఎన్నికల వేడి వాడిగా ఉన్న టైం లో కూడా వీరు జోరు చేయలేరు. వీరిలో మొదటి వారు బీజేపీని ఏపీ ప్రెసిడెంట్ గా చేసిన సోము వీర్రాజు. ఆయన బీజేపీలో నాలుగు దశాబ్దాలు పైగా ఉంటూ వస్తున్నారు. ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పార్టీ పట్ల విధేయత ఉంది. కేంద్ర పెద్దలతో నేరుగా సాన్నిహిత్యమూ ఉంది. అన్ని ఉన్నా తాజా ఎన్నికల్లో టికెట్ మాత్రం తెచ్చుకోకపోయారు. నిజానికి ఆయన రాజమండ్రి నుంచి ఎంపీ సీటుకు పోటీ చేయాలనుకున్నారు. అయితే అక్కడ నుంచి దగ్గుబాటి పురంధేశ్వరి పోటీ చేయడంతో ఆయనకు చెక్ పడింది. పోనీ అసెంబ్లీకి చేయాలని చూసినా రాజమండ్రి సిటీ సీటు ఇవ్వలేదు, అనపర్తిని ఖాళీ పెట్టి ఉంచారు. దాంతో అక్కడ పోటీ చేసినా పరువు పోతుందని ఆయనే నో చెప్పేశారు అని అంటున్నారు. మొత్తానికి ఆయన ఏపీ బీజేపీ అధినాయకత్వం మీద చాలా కోపంగానే ఉన్నారు అని అంటున్నారు. దాని కంటే ముందు ఆయనకు టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకోవడం అసలు ఇష్టం లేదు అని అంటున్నారు. ఇక బీజేపీలో ఆయన మాట చెల్లుబాటు కాకపోవడంతో ఫుల్ సైలెంట్ అయిపోయారు అని అంటున్నారు. మరో నేత విష్ణు వర్ధన్ రెడ్డి. ఆయన చూస్తే బీజేపీలో ఎపుడూ యాక్టివ్ గానే ఉంటూ వచ్చారు. కానీ ఈసారి ఆయనకూ టికెట్ దక్కలేదు. కదిరి అసెంబ్లీ అయినా లేక హిందూపురం ఎంపీ అయినా పోటీకి ఆయన ఆసక్తి చూపారు కానీ టికెట్ దక్కలేదు. దాంతో ఆయన మౌన ముద్ర దాల్చారు. పైగా ఏపీ బీజేపీ అధినాయకత్వం తో ఆయన దూరం పాటించడం టీడీపీతో పొత్తుకు ఆయన కూడా వ్యతిరేకం అన్న ప్రచారం సాగడంతో సీటు దక్కలేదు అని అంటున్నారు. అలాగే రాజ్యసభ సభ్యుడిగా నిన్నటిదాకా ఉన్న తాజా మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు. ఆయన కూడా బీజేపీ అంటే తానే అన్నట్లుగా ఉత్సాహం చూపించేవారు. కానీ ఇపుడు సీన్ మారింది. ఏపీలో బీజేపీలో చేరిన టీడీపీ నేతలకు పలుకుబడి పెరిగింది. దాంతో పాటు విశాఖ నుంచి ఎంపీ సీటు ఆశిస్తే అది దక్కలేదు. దాంతో ఆయన సైతం మౌనమే నా భాష అని ఉండిపోయారు అని అంటున్నారు. రేపటి ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే వీరు మళ్లీ నోరు తెరచి ఏపీ బీజేపీ అధినాయకత్వం వైఖరి మీద విమర్శలు చేసే అవకాశం ఉంటుంది అని అంటున్నారు. అపుడు కేంద్ర నాయకత్వం కూడా పార్టీని ప్రక్షాళన చేయడానికి పురంధేశ్వరిని మారుస్తారు అని అంటున్నారు. అలా కాకుండా టీడీపీ కూటమి గెలిస్తే మాత్రం రానున్న అయిదేళ్ళూ వీరికి అజ్ఞాత వాసమే అని అంటున్నారు. ఎందుకంటే బీజేపీలో ఇప్పటికే కుదురుకున్న నేతలకే చాన్స్ ఉంటుంది. దాంతో వీరి ఫ్యూచర్ ఏంటి అన్నది వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

## మర్యాద రామన్ననే మించిన దాచూరు గ్రామస్తులు మర్యాద

పెంచలకోన బ్రహ్మోత్సవాల సందర్భంగా

దాచూరు లో అన్నదాన చలివేంద్రం ఏర్పాటు






**కలువాయి, మే 22 (వార్తప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని దాచూరు గ్రామంలో పెంచలకోన లో వెలసి ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం మజ్జిగ, నిమ్మరసం, అన్నదాన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పెంచలకోనకు వెళ్లే భక్తులకు మర్యాదపూర్వకంగా వారు మా కుటుంబ సభ్యులే అనే విధముగా వాహనాలను ఆపిమరి భోజనాలను పెడుతున్నారు. అదేవిధంగా భక్తుల కోసం మజ్జిగ, నిమ్మరసం నిరంతరాయంగా ఈ వేసవి తాపం నుండి భక్తులను ఉపశమనం కలిగించేందుకు అందజేస్తున్నారు. ఈ మర్యాదలను చూసిన భక్తులు స్వంత కుటుంబ సభ్యులు వలే దాచూరు గ్రామస్తులు మర్యాద చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా అరటి గెలలను వేలాడదీసి భక్తులు వారికి వారే తీసుకునే విధంగా ఏర్పాటు చేయడం కనుల విందుగా ఉందని భక్తులు తెలిపారు. సందర్భంగా కార్యనిర్వాకులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు జరిగే ఐదు రోజులు మా దాచూరు గ్రామంలో మొదటి రోజు పీర్ల వెంకటయ్య జ్ఞాపకార్థం పీర్ల బ్రదర్స్ మరియు వారి కుటుంబ సభ్యులు, రెండో రోజు గ్రామస్తులు మరియు దాతలు, మూడవరోజు తమ్మిదల బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులు, నాలుగో రోజు అమర శివ, కిషోర్ బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరిస్తారని అలాగే ఈ ఐదు రోజులు ఉదయం మజ్జిగ, నిమ్మరసం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పులిహోర, నిమ్మరసం మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు.

## ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు

**పెనుకొండ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెనుకొండ పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు, స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బెంజ్ సర్కిల్ నుండి ఆటో నగర్ మార్గంలో డ్రైనేజీ సమస్య త్వరగా పరిష్కరించాలి

- జాతీయ రహదారులు, నేషనల్ హైవే అధారటి అధికారులకు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారి బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ మార్గంలో డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జాతీయ రహదారులు నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ లో ఎన్ హెచ్ఎఐ, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆయన ఛాంబర్ లో జాతీయ రహదారి డ్రైనేజీ సమస్య పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారి ఎన్ హెచ్ 65లో బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ మార్గంలో సరైన డ్రైనేజీ లేకపోవడం వలన రెండు కిలోమీట్లం వరకు సుమారు 4 నుండి 5 ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండి వాహన దారులు, పాదచారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సజావుగా ఉండకపోవడంతో నగరంలో భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు జాతీయ రహదారిపై నిల్వ ఉండి నగరం గుండా పోయే వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకున్న సందర్భాలు అనేకం జరిగాయన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో నేషనల్ హైవే అథారిటీ అధికారులు త్వరతగతిన పనులు చేపట్టి పరిష్కరించాలన్నారు. రానున్న వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకుని యుద్ధప్రాతిపదికన ఏ ఒక్కరికి నష్టం కలగకుండా నిబంధనల మేరకు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్ హెచ్ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ రెడ్డి, విజయవాడ ఆర్డివో సిహెచ్ భవాని శంకర్, నగరపాలక సంస్థ ఇఇ చంద్రశేఖర్, సిటీప్లానర్ జూబిన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## అసాంఘిక శక్తులు, అనుమానాస్పద వ్యక్తులు కోసం జిల్లా వ్యాప్తంగా జల్లెడ పడుతున్న పోలీసులు

- జిల్లాలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఫుట్ పెట్రోలింగ్ లు మరియు వాహన తనిఖీలు.







**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు డిప్యూటి పోలీస్ కమీషనర్ల పర్యవేక్షణలో ఆయా డివిజన్ల ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి విస్తృతంగా కార్డన్ %ඪ% సెర్చ్, వాహన తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్, రూట్ మార్చ్ లు మరియు ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించి స్థానిక ప్రజలకు ఎటువంటి అపోహలకు గురికాకుండా మేమున్నాం అని భరోసా ఇచ్చేవిధంగా అవగాహనా కార్యక్రమాలు పోలీసులు నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, మద్యం, మందు గుండు సామగ్రి అక్రమ నిల్వలపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగందని, ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఓట్ల లెక్కింపు రోజు మరియు ఫలితాల అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని, ఎన్నికల నేపధ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, కేసులలో ఇన్వాల్వ్ అయిన, ఎక్కడో ఏదో జరిగిందని వచ్చిన అపోహలను పరిగణలోనికి తీసుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఇతర సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలియజేశారు. ఈ క్రమంలో మంగళవారం నందిగామ డి.వి.ఆర్.కాలనీ ఏరియా మరియు మైలవరం దేవుని చెరువు గ్రామంలో మరియు ఈ రోజు తిరువూరుసుందరయ్య కాలని లలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి 1100 ఇళ్ళను తనిఖీ చేసిన విషయం తెల్సిందే. మొత్తం 8000 మందిని చెక్ చేసి వారిలో 72 మంది అనుమానితులను ఐరిష్ ద్వారా చెక్ చేయగా పాత కేసులు ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించడం జరిగింది. అలాగే 220 మోటారు సైకిళ్ళను చెక్ చేసి 61మోటారు సైకిల్ లను, రెండు ఆటలను సీజ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. అదేవిధంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో 142 లాడ్జిలను, 61 డార్మెట్రిలను/ కళ్యాణమండపములను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా మొత్తం 17 ప్రదేశాలలో ఫ్లాగ్/ రూట్ మార్చ్ లు మరియు ఫుట్ పెట్రోలింగ్ లను నిర్వహించి అనుమానితులు అదుపులోనికి తీసుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎన్నికల నియమావళి ని అతిక్రమించి లా %ඪ% ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేయు 17 మందిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి వద్ద బైండోవర్ చేయడం జరుగుతోంది. అక్రమంగా దాచి ఉంచిన సుమారు 30 వేల రూపాయల విలువైన సుమారు 35 లీటర్ల మద్యం బాటిళ్ళను స్వాదీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా దాచి ఉంచిన సుమారు 26 వేల రూపాయల విలువైన మందుగుండు సామగ్రిని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి అమ్మిన షాపుపై చర్యలు తీసుకోవడం జరిగింది. అదే క్రమంలో షాప్స్ యజమానులకు మరియు సామాన్య ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన యూనిసెఫ్ వైద్యుల బృందం



**ఇబ్రహీంపట్నం మే 22(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీ నుంచి వచ్చిన ప్రతిభా సింగ్ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వైద్యుల బృందం బుధవారం నాడు పరిశీలించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో మురుగునీరు ప్రవాహం, వర్షపు నీరు నిల్వ మరియు నిర్వహణ, బయో వేస్ట్ మెడికల్ మేనేజ్మెంట్ వారి విధానాల్లో పరిరక్షించారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులతో స్వయంగా బృందం మాట్లాడి వివరాలను స్వీకరించారు. జరుగుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వైద్యులను సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాజేష్, కొండపల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మావతి, శిరీష మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భవానిపురం పోలీసు స్టేషన్ సి ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్



**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఔట్ ఏజెన్సీ ప్రాంతంలో భవానీపురం సి ఐ డి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పెట్రోలింగ్ నిర్వహించారు. భవానిపురం స్టేషన్ కి కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ డి ప్రసాద్ ప్రజలను 144 సెక్షన్ అమలు గురించి దాని నిబంధనలు ఉల్లంఘన కు పాల్పడితే చట్టప్రకారం పోలీసులు చేపట్టే చర్యలు పై చైతన్య పరుస్తూ ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ ఈ పెట్రోలింగ్ జరిగింది. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి గొడవలు విద్వేషాలు అరాచకాలు జరగకుండా ఎప్పటికప్పుడు ప్రజలతో మరియు నాయకులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ సస్పెక్ట్ షీటర్లందరి అందరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని సీఐ ప్రసాద్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బెజవాడ కనకదుర్గమ్మ ఆలయ స్వర్ణ తాపడానికి రూ 1లక్షా 40 వేలు విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై డోనర్ సెల్ లో సూర్యరావు పేట, విజయవాడకు చెందిన రెండుచింతల సత్యనారాయణ రూ. 1,40,000/–ల ను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ ఈవో కె ఎస్ రామరావు ని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరికి శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించారు. ఈవో దాతలకు ఆలయం తరుపున గౌరవార్థం అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలి- జిల్లా కలెక్టర్!!!




**మచిలీపట్నం మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. రవాణా, పరిశ్రమలు, ఏపీఐఐసీ, పర్యాటక, కార్మిక, చేనేత, కాలుష్య నియంత్రణ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రవాణా శాఖ ద్వారా వాహనాలకు పర్మిట్ జారీ, రెవెన్యూ వసూళు, వాహనాల లైఫ్ టాక్స్ వసూళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆన్లైన్లో %వ–ఝుతీ% (ఈ –డీటెయిల్డ్ ఆక్సిడెంట్ రిపోర్ట్) నమోదు కలెక్టర్ పరిశీలించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం ప్రతి నెల 3వ శుక్రవారం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమల శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు గురించి కలెక్టర్ ఆరా తీశారు, పారిశ్రామికీకరణ వృద్ధికి కృషి చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఆటోనగర్ లలో, మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పర్యాటక శాఖ ప్రాజెక్టులపై కలెక్టర్ ఆరా తీశారు. పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి పురేంద్ర, పరిశ్రమల శాఖ జీఎం వెంకట్రావు, పర్యాటక శాఖ అధికారి రామ్ లక్ష్మణ్, కార్మిక, చేనేత శాఖా అధికారులు పాల్గొన్నారు

## కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసుల పెట్రోలింగ్

నగరంలో 144 సెక్షన్ అమలు,దాని నిబంధనలు ప్రచారం చేస్తూ....ముందగులు







**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నాగానీ రాష్ట్రంలో ఎన్నికల్లో జరిగిన పలు అవాంఛనీయ సంఘటనలు,దాడులు, హత్యాయత్నం సంఘటనలు పోలీసులకు పాఠాలు నేర్పనట్టున్నాయి. అందుకే పోలీసుల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అప్రమత్తత ఎక్కువైంది. జిల్లాలో తనిఖీలు, విజయవాడ నగరంలో సందు గొందుల్లో పోలీసులు ప్రజల్లో 144 సెక్షన్ల నిబంధనలు మైకు ద్వారా ప్రచారం చేస్తున్నారు. బుధవారం కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలైన చిట్టి నగర్, కే ఎల్ రావు నగర్ ఏరియాలలో వెస్ట్ జోన్ ఏ సి పి మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సి ఐ తిప్పా గణేష్ పర్యవేక్షణ లో సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ చేయడం జరిగింది. ఒకరిద్దరు కంటే ఎక్కువ మంది ఒకే చోట గుమిగూడి ఉండొద్దని,144 సెక్షన్ అమల్లో ఉందని,నిబంధనలు ఉల్లంఘన చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు (జూన్ 4 న) పాన్ షాపుల వద్ద సోడా బుడ్లు ఉంచొద్దని,బడ్డీ కొట్లు, హెూటళ్లు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్స్, పెట్రోల్ బంకు లు మూసివేయాలని ముందస్తుగా మైకు లో ప్రచారం చేస్తూ....పోలీసుల పెట్రోలింగ్ ముందుకు సాగింది.

# అసాంఘిక శక్తులారా ఖబడ్దార్..పోలీసుల నిఘా నేత్రాల నుండి తప్పించుకోలేరు

## ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించడానికి ప్రయత్నించిన వారిపై రౌడీ షీట్స్.

**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసాంఘిక శక్తులారా ఖబడ్దార్ అంటూ పోలీసులు నిఘా నేత్రాలు తెరిశారు. ఎవ్వరినీ వదిలేది లేదని హెచ్చరిస్తున్నారు.ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, ఎన్నికల రోజు, అనంతరం చోటుచేసుకున్న ఘర్షణలు, వివాదాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని నిష్పక్షపాతంగా విచారించి ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత నేర చరిత్ర కలిగిన వారిపై, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఎన్నికలలో ఘర్షణలకు పాల్పడిన వారిని, నేరాలు చేసిన వారిని గుర్తించి వారిలో ఇద్దరు వ్యక్తులపై పి.డి.యాక్ట్ లు, ఒక వ్యక్తిపై నగర బహిష్కరణ, 20 మందిపై రౌడీ షీట్లు, 55 మందిపై (శాంతిభద్రతల విభాగం) సస్పెక్ట్ షీట్స్ మొత్తం 78 మందిపై షీట్లను తెరచి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని సి పి తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ పి.హెచ్.డి.రామకృష్ణ మాట్లాడుతూ....... ఎన్నికల రోజు, ముందు రోజు మరియు తరువాత రోజులలో చోటుచేసుకున్న ఘర్షణలు, వివాదాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని నిష్పక్షపాతంగా విచారించి ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఘర్షణలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, వారు ఎంతటి వారైనా సరే వారిపై చట్టపరంగా కఠిన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సమయంలో మరియు తదుపరి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలలో, గ్రామాలలో ఇప్పటికే పోలీస్ పికెట్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. రౌడీలను, పాత నేరస్తులను, ఘర్షణలకు పాల్పడానికి అవకాశం ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 144 సి.ఆర్.పి.సి, సెక్షన్ 30 ఏపీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది, కనుక గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు, బాణాసంచా కాల్చరాదని, బాణాసంచా విక్రయించరాదని బాణాసంచా తయారీ దారులకు, బాణాసంచా నిలువ ఉంచే యజమానులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ఫలితాల వేళ అభ్యర్థులు, ప్రజలు కూడా సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, కవ్వింపులకు పాల్పడిన, ఘర్షణలకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని సి పి అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 32 మంది వ్యక్తులుకు జైలు మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ మే 22 :వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో బుధవారం 3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 32 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ , ఏడుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్ష మరియు మిగిలిన 25 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ హెచ్చరించారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - ఎస్ ఐ




**మచిలీపట్నం మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల ఫలితాలు దృష్ట్యా,ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే కఠినమైన చర్యలు తప్పవు మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు బుధవారం ఎన్ వీరప్రసాద్, సిహెచ్ పద్మ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఉదేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టు ఆధారాలు లేకుండా కథనాలు రాసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును,వాటికి పూర్తి బాధ్యత ఆ గ్రూప్ అడ్మిన్ తీసుకోవాలన్నారు ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు ఎలక్షన్స్ కు ముందు ఎలక్షన్స్ రోజున మచిలీపట్నం రూరల్ పరిధిలో ఎలక్షన్స్ తరువాత లో కేసులు నమోదు అయినటువంటి ముద్దాయిలు అప్రమత్తంగా ఎటువంటి సంఘ వ్యతిరేక చర్యలలో పాల్గొనకుండా ఉండవలసిందిగా తెలియపరచుచున్నాము అట్లు చేయని యెడల మీపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయబడును ఎన్నికల కోడ్ సెక్షన్ 144 మరియు పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ,నలుగురుకి మించి ఎక్కువ గుంపుగుడి ఉండరాదు అనుమతులు లేని బహిరంగ సభలు,సమావేశాలు,బైక్ ర్యాలీ నిర్వహనాలు శిక్షార్హంద్విచక్రవాహనలతో స్టంట్స్ వేస్తూ,వాహనం యొక్క సైలెంసెర్ తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తాం అనుమతులు లేకుండా డి.జే సౌండ్స్ ఏర్పాట్లు చేసి వేరే వర్గాలను ఇబ్బందులకు గురి చేసే అటువంటి సాహిత్యాలు ,పాటలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని,సౌండ్స్ సిస్టం స్వాధీనం చేసుకోబడును ప్రజలను రెచ్చగొట్టే విదంగా వ్యాఖ్యలు చేస్తూ గొడవలు విద్వేషాలకు కారణం అయినటువంటి వారి యొక్క సమాచారం ఎవరైనా ఇస్తే ఆ సమాచారం గొప్యంగా ఉంచబడును మచిలీపట్నం రూరల్ పరిధిలో శాంతి భద్రతల ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రజలు తమవంతుగా సహాయ సహకారాలు అందించాలికావున మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రజలంతా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు ఎస్సై లు ఎన్ వీరప్రసాద్, సిహెచ్ పద్మ

## దివ్యాంగులకు గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ చేయూత



**ఇబ్రహీంపట్నం మే 22(వార్తా ప్రభ ప్రతినిధి):**-గుడ్ సమారిటన్ సేవా ట్రస్ట్ దివ్యాంగ బాలబాలికలకు చేయూతనిస్తూ అండగా నిలిచింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రవాస భారతీయులైన కన్నా ప్రవీణ్ - సౌమ్య దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమ్ నికేతన్ చిల్డ్రన్స్ హోమ్ లో నివసిస్తున్నటువంటి మానసిక మరియు శారీరిక వికలాంగ బాల బాలికలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ వృత్తి రీత్యా విదేశాలకు వెళ్ళినప్పటికీ, వారు పుట్టి పెరిగిన భారతదేశ ప్రజలకు వారి శక్తికొలదీ సేవ చేయాలన్న ప్రవీణ్ - సౌమ్య దంపతుల ఆశను, పలు సేవాకార్యక్రమాల ద్వారా ఆచరణలో పెట్టిచూపించి, తోటి ప్రవాస భారతీయులకు మార్గదర్శకంగా నిలవటం అభినందనీయం అని తెలిపారు. సేవా దృక్పథం గల స్నేహితులు ఉన్నందున దేవునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగ బాలురు ప్రవీణ్ - సౌమ్య దంపతుల ఇరు కుటుంబ సభ్యుల మేలు కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టేలు శ్రీనివాసరావు, నాగమణి, మౌనిక , మాస్టర్ సుకుమార్, యర్రంశెట్టి అన్నపూర్ణ, ట్రస్ట్ కార్యదర్శి వేల్పుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్టంలో రాబోయేది ఎన్. డి. ఎ. ప్రభుత్వమే



**పెనుకొండ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్టం లో రాబోయేది ఎన్. డి. ఎ. ప్రభుత్వమేనని టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పెనుకొండ టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అధికారం చేపట్టాక అభివృద్ధి తో వైసీపీ పై ప్రతీకారం తీర్చుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మొగ్రి పెద్ద పెంటయ్య కు ఘన నివాళులు

### అంత్యక్రియల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయవాది కడుమూరి ఆనందం, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తదితర ప్రముఖులు



**పూడూరు, మే 22::వార్త ప్రభ** వికారాబాద్ జిల్లా, పూడూరు దూరు మండలం, మిట్టకంకల్ గ్రామంలో మొగ్రి పెద్ద పెంటయ్య మృతి చెందారు. మొగ్రి పెద్ద పెంటయ్య అంత్యక్రియల్లో హైకోర్టు న్యాయవాది కడుమూరి ఆనందం మరియు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ గారు మొగ్రి పెద్ద పెంటయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మిట్ట కంకల్ గ్రామ మాజీ సర్పంచ్ మొగ్రి శ్యామ్ కుమార్ మొగ్రి వంశానికి పెద్ద దిక్కును కోల్పోయామని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో గ్రామ వార్డు మెంబర్లు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, కుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళి అర్పించారు.

## విద్యాదీవెన డబ్బులు పూర్తిస్థాయిలో విడుదలచేయండి

### - మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప, జిల్లా అధ్యక్షులు దాసరి నరేష్



**ఎమ్మిగనూరు మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి )**రాష్ట్రముఖ్యమంత్రి బటన్ నొక్కి దాదాపు మూడునెలలు కావస్తున్నా జగనన్న విద్యాదీవెన డబ్బులు అందక పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కొత్త అక్కడ మీక్ ఇయర్ నూతన విద్యాలయాల్లోకి ప్రవేశించే లోపు విద్య దీవన డబ్బులు పూర్తిగా విడుదల చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసప్ప మాల మానవుడు కర్నూలు జిల్లా అధ్యక్షులు, జై భీమ్ సాయిరాం కర్నూలు జిల్లా బహుజన కళాకారుడు దాసరి నరేష్ ఆవేదన వ్యక్తంచేశారు. ,బుధవారం ఆదోని మాల మహానాడు కార్యాలయంలో జిల్లాకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నరసప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న విద్యాదీవెన ఆర్భాటంగా ప్రవేశపెట్టినప్పటికీ ఆ పథకం ఐదేళ్లలో ఏఒక్క విద్యార్థికి సక్రమంగా, సమయం ప్రకారం నిధులువేసిన దాఖలాలు లేవన్నారు. ఈ సంవత్సరం మార్చి 1న సీఎం జగన్ కృష్ణాజిల్లా పామూరులో ఎంతో ప్రచార ఆర్భాటంగా జగనన్న విద్యాదీవెన నిధులవిడుదలకు బటన్ నొక్కారని, బటన్ నొక్కి మూడునెలలు కావస్తున్నా అరకొర విద్యార్థులకు మాత్రమే విద్యాదీవెన అందిందని తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు ఇంతవరకు నిధులు అందలేదన్నారు. కళాశాలల యాజమాన్యాలనుంచి ఫీజులు వసూళ్ళకై ఒత్తిళ్లు అధికమై విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యాదీవెనను నమ్ముకుని అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఫీజుకడితేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు తెగేసి చెప్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు. విద్యాదీవెన సొమ్ము వస్తుందనే నమ్మకంతో చదివిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను మోసంచేయడం మంచిదికాదని వెంటనే పూర్తిస్థాయిలో విద్యాదీవెన, వసతిదీవెన డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొండూరు లో జర్మనీ బృందం పర్యటన

### ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశీలన



**కడప మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: వైఎస్ఆర్ కడప జిల్లాలోని తొండూరు మండలం తొండూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు బుధవారం జర్మనీ బృందం పర్యటించింది. ఆగ్రో ఎకాలజీలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కోసం పులివెందులలో నెలకొల్పిన ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఇన్ ఆగ్రో ఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ లో నాలుగు రోజుల పాటు జరగనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జర్మనీ కేఎఫ్ డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందం బుధవారం తొండూరు గ్రామంలో రమేష్ అనే రైతు శాస్త్రవేత్త ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించింది. అకాడమీ లో రైతు శాస్త్రవేత్త కోర్సు ను అభ్యసిస్తున్న రమేష్ తన వ్యవసాయ క్షేత్రంలో ఒక ఎకరా విస్తీర్ణంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఏ గ్రేడ్, ఏటీఎం నమూనాలను అవలంబిస్తున్నాడు. రైతు సాధికార సంస్థ ఆదేశానుసారం 80 సెంట్ల విస్తీర్ణంలో ఏ గ్రేడ్, 20 సెంట్ల విస్తీర్ణంలో ఏటీఎం మోడల్స్ వేసి మంచి దిగుబడి సాధిస్తున్నాడు. జర్మనీ కి చెందిన కేఎఫ్ డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందం సభ్యులు ఐరిష్, మాథియాస్, మార్క్, సంగీత, రమేష్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. రమేష్ అనుసరిస్తున్న రెండు నమూనాలను బృంద సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి పంట విధానాలను, పురుగు, తెగుళ్ళ నియంత్రణకు అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సంధర్భంగా రమేష్ ఏయే సంధర్భంలో ఎలాంటి కషాయాలను వాడిన విషయాలను పొందుపరుస్తూ నమోదు చేసిన రికార్డులను కూడా బృంద సభ్యులు పరిశీలించారు. రమేష్ వ్యవసాయ క్షేత్రంలో బయో డైవర్శిటీ పంటలు, రక్షిత పంటలు, ఘన, ద్రవ జీవామృతాల వినియోగం, తెగుళ్ళ నియంత్రణ చర్యలు తదితర అన్ని విషయాలను పరిశీలించిన బృందం రమేష్ అనుసరిస్తున్న మోడల్స్ మరియు విధానాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది. అనంతరం రమేష్ వ్యవసాయ క్షేత్రంలో పండించిన రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన అల్పాహారం



స్వీకరించారు. ఆ తర్వాత బృంద సభ్యులు పులివెందులలోని ఐజి గార్ల్ భవనంలో రైతు శాస్త్రవేత్తలు, మెంటార్లతో సమావేశమై అకాడమీ లో నిర్వహిస్తున్న కోర్సు విధి విధానాలు, ఫీల్డ్ లో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకొన్నారు. జర్మనీ ప్రతినిధి బృందం పులివెందులలోని ఐజి గార్ల్ లో ఈ నెల 25 వ తేదీ వరకు జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అనేక అంశాలపై చర్చిస్తారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, సీనియర్ సలహాదారులు (ఇంటెగ్రేషన్) జి మురళీధర్ , థిమాటిక్ లీడ్ సుధాకర్, డాక్టర్ విజయ్ సందీప్ ఐజి గార్ల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, సలహాదారులు డాక్టర్ కే ఎస్ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేశినేని శివనాథ్ చిన్ని ఎమ్ పి గా 1,50,000 ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయం

### జోష్యం చెప్పిన దళితరత్న పరిశపోగు రాజేష్





**విజయవాడ పశ్చిమ మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి గా ఎన్నికల రణ రంగంలో దిగిన కేశినేని శివనాధ్ (చిన్ని) 1.50000 మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని దళితరత్న పరిశపోగు రాజేష్ జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిశ పోగు రాజేష్ ధీమా వ్యక్తం చేస్తూ....విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ చిన్ని ని ఈరోజు ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల నరసింహారావు, కాంపాటి వెంకటేశ్వరరావు, నూక పోగు ఏసు, రాంబాబు, కాశి, సురేష్ తదితరులతో కలసి గురు నానక్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం అయినా ఎన్టీఆర్ భవన్లో కలసి చిన్ని ని అభినందించి విజయవాడ పార్లమెంటు పరిధిలో ఆరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఘన విజయాన్ని సాధిస్తారని పార్లమెంట్ అభ్యర్థి అయిన మీకు 1,50,000 ఓట్ల పైనే మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో గతంలో లాగా పేద ప్రజలకు ముఖ్యంగా దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని దళిత రత్న పరిశపోగు రాజేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోరుకుంటున్నామన్నారు

## వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణా రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి.

### టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి మే 22 (వార్తా ప్రభ )**వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణా రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, మట్ట గుంట గ్రామంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, మే 13వ తేదీ నాడు జరిగిన ఎన్నికల్లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ బూత్ 202 లో ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డి తన అనుచరులతో ప్రవేశించి ఈవీఎం మిషన్ ధ్వంసం చేసి, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఏజెంట్లను ఎన్నికల అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన అందరిని వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డి తెలుగుదేశం సానుభూతిపరులపై అనేక దాడులు దౌర్జన్యా లకు చాలామంది బలయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డిని అతని అనుచరులని వెంటనే అరెస్టు చేసి శిక్షించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు.

## మూఢనమ్మకాలు నమ్మకండి అంటూ అవగాహన కల్పించిన జేవీవీ సభ్యులు

**కళ్యాణదుర్గం మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్యాణదుర్గం పట్టణంలో



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలపై అపోహలు తొలగిస్తూ మ్యూజిక్ అండ్ మ్యాజిక్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజల్లో హేతువాద ఆలోచనలు పెరిగినప్పుడే విజ్ఞానం పెరిగి మూఢనమ్మకాలపై ఉన్న అపోహలు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 2 న తెలంగాణకు సోనియా గాంధీ రాక



**హైదరాబాద్ : మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ జూన్ 2న తెలంగా ణకు రానున్నారు. యూపీఏ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అనంతరం జరిగిన ఎన్నిక ల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పరా జయం పాలైంది. దాదాపు 10 ఏండ్లు తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం లేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో ఇటీవల ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సమ క్షంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉంటే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆవిర్భావ దినోత్సవం రోజున సోని యాగాంధీ చేత తెలంగాణ గీతాన్ని ఆవిష్కరించను న్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గీతాన్ని విడుదల చేయ నుంది. "జయ జయ హే తెలంగాణ" అనే గీతాన్ని ప్రముఖ కవి మరియు గేయ రచయిత అందె శ్రీ రచించారు. ఈ గీతాన్ని ఫిబ్రవరి 4 న క్యాబినెట్ అధికారికంగా రాష్ట్ర గీతంగా ఆమోదించింది. ప్రస్తుత సందర్భాన్ని ప్రతిబింబించేలా గీతంలో స్వల్ప మార్పులను మంత్రి వర్గం సూచించింది. దాదాపు 1.5 నిమిషాల నిడివి గల తుది వెర్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ గీతానికి సంగీతాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరపరిచారు...

# టీఎస్ ఆర్టీసీ కీ బదులు టీజీఎస్ ఆర్టీసీ గా మారనున్న ఆర్టీసీ సంస్థ




**హైదరాబాద్:మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీఎస్ ఆర్టీసీని త్వరలో టీజీఎస్‌ఆర్టీసీగా మార్చ నున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. త్వరలో లోగోలో మార్పులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక నుంచి బస్సులను టీజీ సిరీస్‌తో రిజిస్ట్రేషన్ చేయిం చనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి ప్రభుత్వం టీఎస్‌ఆర్టీసీగా పేరు మార్చింది. అయితే ఉద్యమం సమ యంలో టీజీని తెలంగాణ వాదులు, ప్రజలు ఉపయో గించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వచ్చాక టీఎస్‌ను టీజీగా మార్చుతామని ప్రకటిం చింది. రాష్ట్రంలో టీజీ అమలుకు కేంద్రం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వగా, అన్ని ప్రభుత్వ సంస్థల పేర్లలో 'టీఎస్'కు బదులు 'టీజీ'ని ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది...

# ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**విజయవాడ, మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు రోడ్డు అప్సర థియేటర్ సమీపంలో ఫర్నిచర్ డీలక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రారంభించారు. రోజురోజుకి వేసవి తాపం పెరిగిపోతుండటంతో అధిక ఎండలను దృష్టిలో ఉంచుకుని ఈ మజ్జిగ చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. స్థానికులతోపాటు నగరానికి ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో దామోదర్, సాయిబాబా, రాంబాబు, యల్లాప్రగఢ సుధీర్, కృష్ణకిషోర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల పై రెవెన్యూ అధికారులు కొరడా..



**జవహర్ నగర్,మే, 22:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో సర్వేనెంబర్751,762 ప్రభుత్వ స్థలంలో వెలసిన పలు రేకుల ఇండ్లతోపాటు బేస్మెంట్లు పూరిగుడిసెలను అక్రమ నిర్మాణాలను భారీ పోలీస్ బలగాల మధ్య మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుచరిత, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను నాలుగు జెసిబిల సహాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ముందస్తు అడుగులు



**విస్సన్నపేట మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో ప్రజాసేవ లక్ష్యంగా అడుగులు వేయడం జరిగిందని ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ మండల సర్వసభ్య సమావేశంలో చెప్పారు. మండలంలో 66 సీసీ రోడ్లు రెండు కోట్ల 92 లక్షలు, 15 సచివాలయాలు 6 కోట్ల 54 లక్షలు 15 ఆర్ బి కే సెంటర్లో మూడు కోట్ల 27లక్షలు, వెల్నెట్ సెంటర్లు 14,రెండు కోట్ల 91 లక్షల రూపాయలు. 60 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో 11 సిసి రోడ్లు మూడు బీటీ రోడ్లు, వీటితో పాటు ప్రభుత్వ పరంగా అమ్మ ఒడి వసతి దీవెన విద్యా దీవెన వైఎస్ఆర్ కానుక ఆసరా చేయూత వైయస్సార్ కాపీ నేస్తం వైయస్సార్ ఈ బీసీ నేస్తం డ్వాక్రా ఆకచలములకు 0 వడ్డీ వైయస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా రైతు భరోసా ఉచిత పంటల బీమా ప్రతి ఇంటికి పైపుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందజేత మందు వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా నీటి కొరత లేకుండా బోర్లు ఏర్పాటు, లాయర్లు పాస్టర్లు పూజారులు మసీదు పూజారులు గౌరవ వేతనాలు నేతను నేస్తం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గుండె సంబంధిత రోగుల కోసం విశాఖ గుంటూరు, కర్నూలు మూడు వైద్య హబ్ లు, మరియు గుంటూరు కర్నూలు విశాఖ కడప కాకినాడ అనంతపురం లలో క్యాన్సర్ కేర్ సెంటర్ లను ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఆరోగ్య రంగంలో వైఎస్ఆర్ ఆర్ వి సి ద్వారా పాతిక లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం పొందిన వారు మన మండలంలో కూడా చాలామంది ఉన్నారు అన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్య ఆసరా తదితర కార్యక్రమాల ద్వారా విలువైన వైద్య పరీక్షలు విలువైన మందులు ఇంటి వద్దకే అందుతున్నాయని చెప్పారు నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా వైద్య రంగాలలో మండలంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వ రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి దే అని తెలియజేశారు . వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీతా డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు దీర్ఘకాలిక రోగులు వీరందరికీ సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో పింఛన్లు ప్రతినెల 1వ తేదీన సూర్యోదయానికి ముందే తలుపు తట్టి అవ్వ తాత అక్క అన్నా అంటూ ప్రేమ ఆప్యాయతలతో అందిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ కుమారి వైస్ ఎంపీపీ లు రెడ్డి శ్రీను గాజుల శ్రీను మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు ఎంపీటీసీలు గద్దల మల్లయ్య మేడా తిరుపతిరావు సర్పంచులు మారేమండ నందమూరి శ్రీరామచంద్ర పుట్రెల స్వాతి కొండ పర్వ రమేష్ చ0ద్రుపట్ల బాలకొండయ్య, చంద్రుపట్ల ఎల్లి బోడె కోఆప్షన్ నెంబర్ జాఫర్ బాబా పంచాయతీ రాజ్ ఏఈ దేవ సహాయం గ్రామ కార్యదర్శులు హరికృష్ణ మురళి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా నాయకులు ప్రకాష్ యూత్ నాయకులు హరి వార్డ్ మెంబర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు సెంటిమెంట్ ఏ పార్టీకైనా విజయానికి తొలిమెట్టు



**విస్సన్నపేట మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందితే ఆ రాజకీయ పార్టీ కి చెందిన శాసనసభ పక్ష నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా పరిపాలన అందించడం సెంటిమెంట్ గా సాగుతోంది. 2014 ఎన్నికలలో నవ్యాంధ్ర రాష్ట్రంలో తిరువూరు నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొక్కిలిగడ్డ రక్షణ నిధి విజయం సాధించడం జరిగింది. తిరువూరు సెంటిమెంట్ కు విరుద్ధంగా ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ విజయకేతనం అత్యధిక స్థానాలలో ఎగురవేయడం తెలిసిందే. 2019 ఎన్నికల లో తిరువూరు నియోజవర్గ శాసనసభ్యునిగా కొక్కిలిగడ్డ రక్షణ నిధి మలివిడత గెలిచి తిరువూరు సెంటిమెంటు పునర్ జీవం కల్పిస్తూ తాను విజయం సాధించి వైసీపీ ప్రభుత్వ పరిపాలనకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డి సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో గడపగడపకు ప్రభుత్వ సేవలను మారుమూల గ్రామాలలో సైతం అందించేందుకు పునాది వేసిన ఎమ్మెల్యేగా కొక్కిలిగడ్డ రక్షణ నిధి చరిత్రలో నిలిచారని చెప్పవచ్చు . ఆరడుగుల ఆజానుబావుడైన ఆయన అజాతశత్రువుగా 10 సంవత్సరాలు తొలి 5 సంవత్సరాలు ప్రతిపక్షంలోనూ మలి ఐదు సంవత్సరాలు అధికారపక్షంలోనూ పరిపాలన అందించిన విషయం సర్వత్రా తెలిసిందే. సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెట్ సెంటర్ లు తదితరాలను ఏర్పాటు చేయడమే కాక తిరువూరు నియోజవర్గ పరిధిలో గ్రామ గ్రామాన అర్హులైన పేదవారికి నివేశన స్థలాలు అందించడం జరిగింది. నియోజకవర్గ చరిత్రలో 20 24 ఎన్నికలలో బారులు తీరిన తెలుగింటి ఆడపడుచుల సాక్షిగా జూన్ 4వ తేదీన ఈవీఎంల ద్వారా వెలువడే కౌంటింగ్ ప్రక్రియలో టిడిపి అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావు వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు ఇద్దరిలో తిరువూరు సెంటిమెంట్ ను నిలిపేది ఎవరనేది తెలియవలసి ఉన్నది. పోల్ మేనేజ్మెంట్ లో ఎవరికి వారు సమపాళ్లలో విజయం సాధించిన ఓటర్ దేవుళ్ళు మా వెనక ఉ న్నారంటే మా వెనక ఉన్నారని మాకే మద్దతు తెలిపారని ఎవరి అంచనాలను వాళ్ళు కిందిస్థాయి శ్రేణుల వద్ద నమ్మకంగా చెప్పినట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా పోలైన మహిళా ఓటింగ్ వైసీపీ ప్రభుత్వ పథకాలను అందించిన విధానానికి కృతజ్ఞతగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారని వైసిపి నాయకులు అంచనా వేస్తూ విశాఖపట్నం రాజధాని కేంద్రంగా సాగర తీరాన వైఎస్ జగన మోహన రెడ్డి ఆంధ్ర రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా జూన్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం కార్యక్రమాలను జరుపుతారని ప్రచారం జరుగుతుంది. మరోవైపు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన టిడిపి మేనిఫెస్టో సూపర్ 6 పథకాలను పొందేందుకు ఆకర్షితులై మహిళలు ఎన్నికల సమయం ముగిసే సమయానికి భారీ ఎత్తున బారులు తీరి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అమరావతి రాజధానిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా జూన్ 10వ తేదీన ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని టిడిపి అభిమానులు అనుకుంటున్నారు. తిరువూరు నియోజకవర్గ చరిత్రలో మీడియా ప్రెస్ మీట్ లు లేకుండా జరిగిన ఎన్నికలు ఇవేనని బావి ఆంధ్ర రాష్ట్ర ఎన్నికలలో ఇది ఒక మైలు రాయిగా నిలుస్తుందని మీడియాను కలవని అభ్యర్థులు గా కొందరు చరిత్ర పుటలలో లిఖించబడతారని రాజకీయ మేధావులు అనుకుంటున్నారు.

# నర్సు లను సిస్టర్ అని పిలవడం కన్నా అమ్మని పిలవటమే సముచితం

## నర్సుల దినోత్సవం లో డాక్టర్ మమత రఘువీర్.



**కూకట్ పల్లి,మే22 (వార్తాప్రభ):**నర్సుల వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, రోగికి బాధా నివృత్తి అయాక ముందు స్మరించుకునేది, నర్సులనే అని నర్సులను సిస్టర్ అని పిలవడం కంటే అమ్మ అని పిలవడమే సముచితం గా వుంటుందని బాలలు, స్త్రీల హక్కులు, సాధికారత కోసం విశేష కృషి చేస్తూ అంతర్జాతీయ గుర్తింపు పొందిన డా.మమతా రఘువీర్ అన్నారు.శ్రీ శ్రీ హొలిస్టిక్ హాస్పటల్ లో జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మరియు మాతృదినోత్సవ వేడుకలలో ఆవె ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగిచారు.ఆధునిక కాలంలో స్త్రీలు ఇంటా, బయట పనితో పాటు పిల్లల సంరక్షణను చేసుకోడానికి ఒత్తిడికి లోనవుతున్నారని, వారు తమ ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలని డా.మమత కోరారు.సభకు డా.ఆలూరి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. హాస్పటల్ ఛైర్మన్ డా.వి.ఎస్.రామచంద్ర, మేనేజింగ్ డైరక్టర్ డా.తుషార నర్సులకు, సమావేశంలో పాల్గొన్న తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. హాస్పటల్ లో ప్రసవించిన కొంతమంది తల్లులను వీరపనేని కామాక్షమ్మ సత్కరించి శుభాశీస్సులందించారు.హాస్పటల్ లో అత్యుత్తమ సేవలందిచిన నర్సులను సన్మానించారు.

# రేణుకా ఎల్లమ్మ సేవలో బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి

**వేములవాడ, మే22 (వార్తాప్రభ):** వే ముల వాడ నియో జక వర్గంలోని రు ద్రవరం గ్రామంలో జరు గుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జమ దగ్ని మునిరాజుల సిద్దోగ మహోత్సవలో బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

# ఇబ్రహీంపట్నం ఎంఈవోపై విచారణ నేడు

**ఇబ్రహీంపట్నం, మే 22 (వార్తా ప్రభ ప్రతినిధి):–** విద్యా సంబంధిత విషయాల్లో సరైన రీతిలో స్పందించకుండా నిర్లక్ష్యం వహించిన ఇబ్రహీంపట్నం ఎంఈవో సిహెచ్.పుష్పలతపై విచారణకు జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి.సుబ్బారావు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పాఠశాల విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వీసెస్) జి.రాజేశ్వరి ఈ నెల 23న ఇబ్రహీంపట్నంలో విచారణ చేపట్టనున్నారు. గతంలో ఎంఈవో పుష్పలతపై అనేక ఆరోపణలతో పాటు ఈ ఏడాది ఫిబ్రవరి 11న పత్రికల్లో వచ్చిన కథనాలు, స్థానిక సెయింట్ జేవియర్ స్కూల్ లో జరుగుతున్న ఫీజుల రగడపై సరైన రీతిలో స్పందించకుండా నిర్లక్ష్యం వహించినందుకు నందిగామ డీవైఈవో జిల్లా విద్యాశాఖ అధికారికి రిపోర్టు ఇచ్చారు. దీంతో ఎంఈవోపై విచారణ చేపట్టాలని డీఈవో ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

# ప్రస్తుతం సాధారణంగానే కిర్గిజ్‌స్థాన్‌లో పరిస్థితి

## విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ యురేషియా అదనపు కార్యదర్శి చరణ్‌జీత్ సింగ్

**విజయవాడ :మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కిర్గిజ్‌స్థాన్‌లో పరిస్థితి ప్రస్తుతం సాధారణంగానే ఉందని, మే 23 నుండి ప్రతిరోజూ బిష్కెక్ నుండి న్యూఢిల్లీకి నేరుగా 2 విమానాలు నడుపుతున్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి చరణ్‌జీత్ సింగ్ ఏపీఎన్ఆర్టీఎస్ కు తెలిపారు. కిర్గిజ్‌స్థాన్‌లో పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థ ఏపీఎన్ఆర్టీ సొసైటీ నిరంతరం పర్యవేక్షిస్తోంది. మన తెలుగు విద్యార్థులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారికి కౌన్సెలింగ్ ఇస్తోంది. ఏపీఎన్ఆర్టీఎస్, అందుబాటులో ఉన్న సమాచారాన్ని, విదేశాంగ శాఖ ఇస్తున్న సలహాలను, సకాలంలో విద్యార్థులకు తెలుపుతోంది. తమ ప్రయత్నాలకు కొనసాగింపుగా కిర్గిజ్‌స్థాన్‌లో ఏపీ విద్యార్థుల భద్రత, శ్రేయస్సును గురించి, అలాగే ప్రస్తుత పరిస్థితి, విద్యార్థుల సమస్యల గురించి వివరిస్తూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, యురేషియా అదనపు కార్యదర్శి చరణ్‌జీత్ సింగ్ కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతోంది. కిర్గిజ్‌స్థాన్‌లోని ఏపీ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి వచ్చిన, వస్తున్న అభ్యర్థనలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు వివరిస్తూ త్వరితగతిన విద్యార్థులను స్వదేశానికి రప్పించే అవకాశాల గురించి ఏపీఎన్ఆర్టీఎస్ ఆరా తీసింది.అదనపు కార్యదర్శి కార్యాలయం–యురేషియా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీనిపై స్పందించి కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్ లో ప్రస్తుత పరిస్థితి సాధారణంగానే ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ కు తెలియజేసింది. మన దేశ వైద్య విద్యార్థులు భారతదేశానికి తిరిగి రావడానికి ముందు, నేషనల్ మెడికల్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. విద్యార్థులు భారతదేశానికి తిరిగి రావాలనుకుంటే, మే 23 నుండి బిష్కెక్ నుండి న్యూఢిల్లీకి నేరుగా ప్రతిరోజూ రెండు (2) విమానాలు నడుస్తాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఏదైనా అత్యవసర సహాయం కోసం, భారతీయ, తెలుగు విద్యార్థులు బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయం వారి హెల్ప్‌లైన్ నంబర్ 0555710041 ను సంప్రదించవచ్చు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయపడవద్దని, అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎంబసీ సూచించినట్టు సురక్షిత ప్రదేశాల్లోనే ఉండాలని ఏపీఎన్ఆర్టీఎస్ మరోసారి విజ్ఞప్తి చేసింది. కిర్గిజ్‌స్థాన్‌లోని ఏపీ విద్యార్థులు సహాయం కోసం ఏపీఎన్ఆర్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ నంబర్లు 091 863 2340678బీ 091 85000 27678(వాట్సాప్) లేదా ఇమెయిల్ info@apnrts.com; helpline@apnrts.com ను సంప్రదించవచ్చని ఏపీఎన్ఆర్టీ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.

# ఏపీలో కౌంటింగ్.. నేతలకే కాదు.. ప్రజలనూ భయపెడుతోందా?

**అమరావతి మే 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌంటింగ్ ఎప్పుడు జరుగుతుందా? ఫలితం ఎప్పుడు వస్తుందా? అని ఒకప్పుడు ప్రజలు ఆశగా ఎదురు చూసేవారు. ఎందుకం టే.. వారి అభిమాన నాయకుల గెలుపుపై వారికి ఉండే అభిమానం అలాంటింది. కానీ, ఇప్పుడు ఏపీలో మాత్రం కౌంటింగ్ అంటేనే నాయకుల మాట ఎలా ఉన్నా.. ప్రజలు భయపడిపోతున్నారు. కౌంటింగ్ రోజు వస్తోందని అంటేనే..



ప్రజలు గుండెలు చేత బట్టు కునే పరిస్థితి వచ్చింది. నిజానికి ఏపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ఉత్కంఠ మధ్య ఎన్నికలు జరిగాయి. పార్టీలు హోరా హోరీగా పోరాడుకున్నాయి. సవాళ్లు.. ప్రతిసవాళ్ల స్థానంలో విమర్శలు, వికృత వ్యాఖ్యలు కూడా చోటు చేసుకున్నాయి.రెచ్చగొట్టుకున్నారు. రాళ్లేయాలని అన్నారు. ఇలా.. ఏపార్టీ కూడా తక్కువగా అయితే.. ఎన్నికల ముందు ప్రచారం చేయలేదు. అన్నీ ఆ తానులో ముక్కలే అన్నట్టుగా వ్యవహరించాయి. దీంతో ఎన్నికల రోజు.. అనంతరం మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో విధ్వంసాలు రాజ్యమేలాయి. అమాయక పార్టీ కార్యకర్తలపై వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. కొందరు ఇప్పటికే అరెస్టయ్యారు. మరికొందరి కోసం .. పోలీసులు జల్లెడ పడుతున్నారు. వారి కుటుంబాలను కూడా తీసుకువెళ్లి విచారిస్తున్నట్టు మరోవైపు ఆందోళన వ్యక్తమవుతోంది.మొత్తంగా చూస్తే.. ఎన్నికల తర్వాత.. చెలరేగిన హింస తాలూకు పర్యవసానం నాయకులను భయ పెడుతోంది. ఇదిలావుంటే.. ఇప్పుడు కౌంటింగ్ రోజు.. ఎలాంటి విధ్వంసాలైనా జరిగే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు చెప్పడం.. మరో హెచ్చరి కగా మారింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలను అంచనా వేయడంలో విఫలమైన పోలీసులను పదవుల నుంచి తప్పించిన కేంద్ర ఎన్నికల సంఘం.. నిఘా వ్యవస్థను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే గుట్టు చప్పుడు కాకుండా.. కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలను గత రెండు రోజులుగా రాష్ట్రంలోనే మకాం వేయించినట్టు తాజాగా వెలుగు చూసింది.వీరు ఇచ్చిన నివేదిక ప్రకారం.. ఓటింగ్ రోజు రాష్ట్రంలోని 30–42 నియోజకవర్గాల్లో అల్లర్లకు అవకాశం ఉందని.. హత్యలు జరిగినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని.. కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు నివేదిక ఇచ్చాయి. ఇది తాజాగా వెలుగు చూసింది. దీంతో రాష్ట్రంలో కౌంటింగ్‌కు ముందు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. కౌంటింగ్ రోజు దాదాపు కర్ఫ్యూ వాతావరణం ఉండే అవకాశం కూడా ఉంటుందని.. డీజీ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కౌంటింగ్ రోజు ఏమైనా జరిగే ఛాన్స్ ఉ ందని తెలియడంతో ప్రజలు బిక్కటిల్లు తున్నారు. మరోవైపు.. అనుమానం ఉన్న ప్రతి వ్యక్తినీ అదుపులోకి తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. వచ్చే వారం రోజుల్లో ఎంతమందిని అదుపులోకి తీసుకుంటారో అనే బెంగ రాజకీయ వర్గాలలో వినిపిస్తోంది.

# చైర్మన్ చలసాని ఆంజనేయులుకు ఘన సన్మానం

● అందరి సమిష్టి కృషితో విజయా డెయిరీ అభివృద్ధి : చైర్మన్ చలసాని ఆంజనేయులు





**హనుమాన్ జంక్షన్,మే 22 (వార్తాప్రభ) :** పదవిని అధిరోహించిన నాటినుండి పాడి రైతులకు అండగా అనునిత్యం వారి శ్రేయస్సుకు పాటుపడుతూ 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కు బుదవారం హనుమాన్ జంక్షన్ లోని కాకాని కళ్యాణ మండపం లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, స్నేహితులు రైతులు చలసాని ని పూలదండల తో ముంచెత్తారు. ఐదు సంవత్సరాల్లో చలసాని ఆంజనేయులు పాడి రైతులకు చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ పెద్దలు పాలకవర్గ సభ్యులు అందరి సమిష్టి ప్రయాణం , అభివృద్ధిలో నాతో కలసి ఉండటం వల్ల ఇది సాధ్యం అయిందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల సంఘాల నాయకులు, విజయా డెయిరీ ఉద్యోగస్తులు , అభిమానులు పాల్గొన్నారు.

# ఐటీఐ తో మెండుగా ఉద్యోగావకాశాలు

● ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు



**పెడన,మే 22 (వార్తాప్రభ) :** ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన వారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నా యని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు తెలిపారు.బుధవారం ఉదయం మచిలీపట్నం లో కృష్ణ జిల్లా ఒకేషనల్ గైడెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ డిగ్రీలు చదవాల్సిన అవసరం లేదని పెద్ద పట్టాలు పుచ్చుకోవాల్సిన పనిలేదని..చదువులకు వేలకు వేలు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా విద్యార్థులు పదో తరగతి తర్వాత ఐటిఐ కోర్సు పూర్తి చేస్తే వారి నైపుణ్యాన్ని బట్టి ప్రభుత్వ - ప్రయివేట్ రంగాల్లో అనేక ఉద్యోగాలు సులభంగా పొందవచ్చు అని అన్నారు. అదే విధంగా ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి గౌరిమణి మాట్లాడుతూ ఐటిఐ తో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని ఐటిఐ అడ్మిషన్లు జూన్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి అని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ త్వరితగతిన దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైపుణ్యాలను పెంచుకుంటూ ఉపాధి అవకాశాలను అందుకోవాలన్నారు. అందుకు ప్రభుత్వం కూడా సంస్కరణలు అమలు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని అన్నారు.ఐటిఐ తో విదేశాల్లో ఉపాధి అవకాశాలు స్వదేశంలో ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలతోపాటు ఉన్నతంగా ఎదగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ అర్.వెంకట్రావ్ మాట్లాడుతూ ఐటిఐ తో అనేక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా.సుధాకర్ బాబు జి మాట్లాడుతూ షార్ట్ టర్మ్ లో జీవితంలో స్థిరపడాలంటే ఐటిఐ ఉత్తమ ఎంపిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఐ.పద్మ రాణి ఒకేషనల్ గైడెన్స్ వై.సత్య బ్రహ్మం ఒకేషనల్ అధికారి సల్మాన్ రాజ్ ప్రవేట్ ఐటిఐ మేనేజ్మెంట్ ప్రతినిధి కోటేశ్వరరావు,కృష్ణవేణి ఐటిఐ కళాశాల అధినేత కె.రమేష్,ఉపాధి కల్పన శాఖ సిబ్బంది జయరాజ్. జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్



**అమరావతి,మే 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. తాజా షెడ్యూల్ ప్రకారం మే 23 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి తెలిపారు.

**27 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన..** ధృవపత్రాల పరిశీలన 27 నుంచి జూన్ 3 వరకు చేపట్టనున్నారు. మే 31 నుంచి జూన్ 5వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకకు అవకాశం కల్పించారు. ఐచ్చికాలు మార్చుకునేందుకు మే 5వ తేదీలోనే వెసులుబాటు కల్పించారు. ఇక మే 7న సీట్ల కేటాయింపు ఉంటుంది. మే 10 నుంచి 14 వరకు విద్యార్థులు సీట్లు పొందిన కాలేజీల్లో ప్రవేశాలు పొందవల్సి ఉంటుంది. విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో వ్యక్తిగతంగా లేదంటే ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అనంతరం జూన్ 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. కాగా ఈ ఏడాది పాలిసెట్ ఫలితాలు మే 8వ తేదీన విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాల్లో మొత్తం 1,24,430 మంది అర్హత సాధించారు. వీరిలో బాలికలు 50,710 (89.81 శాతం) మంది, బాలురు 73,720 (73.72 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే ఈ ఏడాది పాలీసెట్ ఉత్తీర్ణత 87.61 శాతం నమోదైంది. ఈ పరీక్షకు మొత్తం 1.42 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పాలీసెట్‌లో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరి, ఇతర అంశాల ఆధారంగా కౌన్సెలింగ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో వివిధ డిప్లొమా కోర్సుల్లో సీటు కేటాయిస్తారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలు మొత్తం 267 ఉన్నాయి. వాటిల్లో మొత్తం 82,870 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఇప్పటికే సాంకేతిక విద్యాశాఖ స్పష్టం చేసింది.

# తాడిపత్రి ఘటనలో అమాయకులపై అక్రమ కేసులు

● పక్కజిల్లా డీఎస్పీ చైతన్య ఎవరి అనుమతితో వచ్చి తాడిపత్రిలో దాడులు చేశారు? ● పిన్నెల్లి చేసిన సిగ్గుమాలిన పనిని దేశం మొత్తం చూసింది

● రాష్ట్రంలో అల్లర్లకు కారణం వైసీపీ నేతలే...అయినా టీడీపీపై నిందలు ● టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి



**అమరావతి,మే 22 (వార్తాప్రభ) :** తాడిపత్రిలో జరిగిన అల్లర్లలో సంబంధంలేని వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి అన్నారు. జిల్లాతో సంబంధంలేని డీఎస్పీ చైతన్య అర్ధరాత్రి పూట జేసీ ఇంట్లోకి దూరి సిబ్బంది, పొరుగువారిపై దాడులకు పాల్పడ్డారన్నారు. బుధవారం సచివాలయంలో సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...."తాడిపత్రిలో టీడీపీకి చెందిన వారినే ఎక్కువమందిని కేసుల్లో ఇరికించారు. పెద్దారెడ్డి, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారు. 728 మందిని నిందితులుగా చూపిస్తున్నారు. కిందిస్థాయిలోని పోలీసులు టీడీపీకి చెందిన వారినే ఎక్కువ మందిని చూపిస్తున్నారు. దీపక్ రెడ్డి, పవన్ రెడ్డిపై 307 సెక్షన్ నమోదు చేశారు. కౌంటింగ్ రోజున మళ్లీ అరాచకాలకు పాల్పడాలని చూస్తున్నారు. సీఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తప్పుడు కేసుల్లో అమాయకులను ఇరికించొద్దు. జగన ప్రమాణస్వీకారం నాడు దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా చేస్తానన్నాడు. తెనాలిలో అన్నాబత్తిన శివకుమార్ బూత్ లో ఓటరును కొట్టారు...ఇది దేశం మొత్తం చూసింది. బీహార్ లో నాడు జరిగిన ఘటనలు ఇప్పుడు ఏపీలో జరుగుతున్నాయి. ఓటర్ల ముందు పోలింగ్ రోజును ఓటరును కొట్టారు. జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రకయలో పాల్వాయి గేటులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం ధ్వంసం చేశాడు. దేశం మొత్తం ఇప్పుడు రాష్ట్రం వైపు చూస్తుంది. ఈవీఎం పగలగొట్టి దేశం దాటిపోవాలని చూస్తున్నాడు. పోలింగ్ బూత్ లో ఏజంట్ పై దాడి చేశారు. తురకా కిశోర్ అనే వ్యక్తి కూడా దాడులకు పాల్పడ్డారు. ఇతను గతంలో బోండా ఉమ, బుద్ధా వెంకన్నపై దాడికి పాల్పడ్డాడు. వారిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. 13న ఈవీఎం పగలగొట్టినా పిన్నెల్లిపై చర్యలు తీసుకోలేదు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదులో పోలింగ్ సిబ్బంది, అధికారులు ఈ ఘటనను సీఈవో దృష్టికి తీసుకురాలేదు. 15న ఇచ్చిన ఫిర్యాదులో కూడా సీసీ రికార్డులో రికార్డు అయినా గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఈ ఘటనతో దేశం మొత్తం రెండో సారి ఏపీవైపు చూసింది. పిన్నెల్లిపై 10 సెక్షన్లు పెట్టి కేసు నమోదు చేస్తే రాష్ట్రం వదిలి పారిపోయాడు. ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి భయపడి పారిపోయాడు. కానీ సీఎస్ మాత్రం సెక్రటేరియట్ లో కూర్చున్నాడు. జవహర్ రెడ్డి నాయకత్వంలోనే యంత్రాంగం అంతా పని చేస్తోంది. ఈ ఘటనలన్నింటికీ జవహర్ రెడ్డే బాధ్యుడు. సీఎస్ తక్షణమే బాధ్యతల నుండి తప్పుకోవాలి. ప్రజాప్రాతినిధ్య చట్టం అమలు చేసి పిన్నెల్లిని అనర్హుడిగా చేర్చాలి. దేశంలో మరోసారి ఈవీఎం పగలగొట్టకుండా చర్యలు తీసుకోవాలి. అంబటి, జోగి, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అల్లర్లకు చంద్రబాబు, పురంధేశ్వరి, పవన్ కళ్యాణ్ కారణం అని సిగ్గు లేకుండా మాట్లాడారు. ఏపీలో ఏం జరుగుతోందని సీఈవోను అడిగే దుస్థితి ఏర్పడింది. సాక్షిలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై తప్పుడు ప్రసారాలు చేస్తున్నారు.ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఒక టేబుల్ పైనే లెక్కించేలా కలెక్టర్, డీఈవోలకు ఆదేశాలు జారీ చేయాలి" అని కోరారు. దీపక్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రిలో ప్రతి 20 నిమిషాలకు ఒకసారి పెద్దారెడ్డి, ఆయన కొడుకు బూత్ లలోకి చొరబడి దాడులకు తెగబడ్డారు. 15 నుండి 18 ఘటనలను ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చాము. సిట్ ద్వారా దర్యాప్తు చేస్తున్నామని చెప్తున్నారు...91 మందిని అరెస్టు చేస్తే అందులో 51 మంది టీడీపీ వారే ఉన్నారు. సిట్ వచ్చి వెళ్లిన తర్వాత 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. నేను ఘటనలో లేకపోయినా నన్ను, జేసీ పవన్ రెడ్డిని చేర్చారు. కౌంటింగ్ రోజును ఎవర్నీ లేకుండా చేయాలని చూస్తున్నారు. సక్రమంగా కౌంటింగ్ జరిగేలా సీఈసీ చర్యలు తీసుకోవాలి. తాడిపత్రికి సంబంధించి ఆధారాలతో సహా సీఈసీకి ఇచ్చాం. అరాచకాల్లో బీహార్ కూడా వెనకబడింది. పక్క జిల్లాకు చెందిన డీఎస్పీ చైతన్య ఎస్పీ అనుమతి లేకుండా వచ్చి అర్ధరాత్రి పూట దాడులకు పాల్పడ్డారు. దాడులకు సంబంధించి సిట్ అధికారులు కనీసం సంప్రదించలేదు. అక్రమ కేసులు పెట్టిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి. కౌంటింగ్ రోజున మాకు కౌంటింగ్ కేంద్రాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎపి కొత్త ప్రభుత్వంతో సఖ్యత కొనసాగిస్తాం : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తిరుమల,మే 22 (వార్తాప్రభ) :** ఎపిలో ఏర్పడబోయే నూతన ప్రభుత్వ సహకారంతో, ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధించేలా తన వంతు కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.. ఇవాళ ఉదయం తిరుమల శ్రీవారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అనందరం ఆలయం వెలుపల రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, త్వరలో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయ నూతన ప్రభుత్వ సహకారంతో, ఉభయ రాష్ట్రాల్లో సమస్యల పరిష్కారానికి, ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అలాగే తిరుమలలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్యాణ మండపం, వసతి గృహం ఏర్పాటుకు, నూతన ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అనుకూలించి, రైతాంగం సస్యశ్యామలం కావాలని కోరారు.

# బోనస్ పేరుతో కాంగ్రెస్ ? మోసం : బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 22 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బీజేపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి పంటకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే రూ.500 బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. రాష్ట్రంలో సన్న వరి తక్కువ మంది రైతులు వేస్తారన్నారు. యాసంగిలో 90 శాతం దొడ్డు రకం ధాన్యమే రైతులు పండిస్తారన్నారు. రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. ఇప్పుడేమో ఆగస్టు 15 లోగా చేస్తామని అంటున్నారని సీరియస్ అయ్యారు.

**కేంద్రం సిద్ధం..** డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. చాలా తక్కువ మంది రైతులే సన్న వడ్లు పండిస్తారని తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అన్ని రకాలుగా రాష్ట్ర రైతులకు అండగా ఉందన్నారు. రబీ కింద 75 లక్షల ధాన్యం సేకరించాలని ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు.

**రెండు పార్టీలది ఒకే తీరు..** గతంలో బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గాస్తున్నారన్నారు. నిన్న 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. ఇలాగే కొనసాగితే ధాన్యం కొనేందుకు మరో 2 నెలలు సమయం పడుతుందన్నారు. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

# వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ● రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కృషోన్నతి యోజన పథకాల అమలుపై రాష్ట్ర స్థాయి శాంక్షనింగ్ కమిటీ సమావేశం



**అమరావతి,మే 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కృషోన్నతి యోజన కింద వ్యవసాయ, అనుబంధ రంగాల్లోని పథకాలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి అమలు చేసేందుకు సంబంధించి కన్సాలిడేటెడ్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక-2024-25 అమలుపై రాష్ట్ర స్థాయి శాంక్షనింగ్ కమిటీ సమావేశం బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.రాష్ట్రీయ కృషి వికాసయోజన, కృషోన్నతి యోజన కింద 2024-25లో వార్షిక కార్యాచరణ ప్రణాళిక కింద రూ.1193 కోట్ల రూపాయల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వివిధ పథకాలు అన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి అమలు చేస్తున్నారు. ఈ వార్షిక కార్యాచరణ ప్రణాళిక కింద చేపట్టనున్నవివిధ పథకాలకు సంబంధించి కేటాయించిన నిధుల మంజూరు తదితర అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా రాష్ట్రీయ కృషి వికాస యోజన వార్షిక కార్యాచరణ కింద సాయిల్ హెల్త్ ఫెర్టిలిటీ, రెయిన్ ఫెడ్ ఏరియా డెవల్మెంట్, సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్, క్రాపు డైవర్శిఫికేషన్ ప్రోగ్రామ్,పెర్ డ్రాప్ మోర్ క్రాప్,ఆగ్రో ఫారెస్ట్రీ,పరంపరాగతి కృషి వికాస్ యోజన పథకాలకు కేటాయించిన నిధులు వాటి ద్వారా చేపట్టిన కార్యక్రమాలను సిఎస్ డా.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ రంగంలో 134 కోట్ల వ్యయంతో కస్టమ్ హైరింగ్ కేంద్రాల్లో డ్రోన్లను అందుబాటులోకి తేవడం, రైతు భరోసా కేంద్రాల ద్వారా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం, జిల్లా స్థాయిలో పెస్టిసైడ్స్ టెస్టింగ్ లేబరేటరీలు ఏర్పాటు, జిల్లా అగ్రి ఇన్పుట్స్ క్వాలిటీ కంట్రోల్ లేబరేటరి ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ లేబరేటరీల్లో తగిన పరికరాలు అందుబాటులోకి తేవడం వంటి అంశాలపై సిఎస్ సమీక్షించారు. తదుపరి కృషోన్నతి యోజన కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. ముఖ్యంగా రాష్ట్రీయ కృషి వికాస యోజన ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగ పునరుజ్జీవనం కోసం రెమ్యునరేటివ్ అప్రోచ్‌లు రైతుల ప్రయత్నాలను బలోపేతం చేయడం, నష్టాలను తగ్గించడం, వ్యవసాయ వ్యాపార వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకమైన ఆర్థిక కార్యకలాపంగా మార్చడం లక్ష్యంగా ఉంది. కృషోన్నతి యోజన కింది నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్, నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్ సీడ్స్ అండ్ ఆయిల్ పామ్స్, నేషనల్ మిషన్ ఫర్ సైస్టెనబుల్ అగ్రికల్చర్, సాయిల్ హెల్త్ కార్డు పథకం, పరంపరాగత్ కృషి వికాస్ యోజన, నేషనల్ స్కీం ఆన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అండ్ టెక్నాలజీ,ఇంటిగ్రేటెడ్ స్కీం ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్, ఇంటిగ్రేటెడ్ స్కీం ఆన్ అగ్రికల్చర్ సెన్సస్ అండ్ స్టాటిస్టిక్స్, ఇంటిగ్రేటెడ్ స్కీం ఆన్ అగ్రికల్చర్ కో-ఆపరేషన్, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ డిబెంచర్స్ ఆఫ్ స్టేట్ ల్యాండ్ డెవలప్మెంట్ బ్యాంక్స్, నేషనల్ అగ్రిటెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్,ప్రైస్ స్టెబిలైజేషన్ ఫండ్ ఫర్ సెరీల్స్ అండ్ వెజిటబుల్స్ కార్యకలాపాలు అన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి అమలు చేసేందుకు కృషి జరుగుతోంది.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, ఆశాఖ కమీషనర్ సిహెచ్.హరికిరణ్, ఉద్యాన వన శాఖ కమీషనర్ శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా శాఖలకు సంబంధించి అమలు చేస్తున్నకార్యక్రమాలను తెలియ జేశారు. ఈసమావేశంలో రాష్ట్ర రైతు సాధికార సమితి ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ కుమార్, పౌరసరఫరాల శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమ్మర్‌లో పైనాపిల్ తింటే ఈ సమస్యలన్నీ దూరం..

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

VARTHAPRABHA HEALTH





సీజన్ మారినప్పుడల్లా ఆ సీజన్‌కి తగిన ఆహారం తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే సమ్మర్‌లో పైనాపిల్ తింటే ఏయే లాభాలున్నాయో తెలుసుకోండి. సమ్మర్‌లో పైనాపిల్ తింటే ఈ సమస్యలన్నీ దూరం..పోషకాహారం తీసుకోవడం వల్ల సీజనల్‌గా వచ్చే సమస్యల్ని తగ్గించుకోవచ్చు. మరీ ముఖ్యంగా ఎండాకాలంలో శరీరంలో డీహైడ్రేషన్, అలసట, అజీర్తి వంటి సమస్యలు పెరుగుతాయి. దీనిని కంట్రోల్ చేసేందుకు మన డైట్‌లో కొన్ని రకాల ఆహారాలను మన డైట్‌లో చేర్చుకోవాలి. అందులో పండ్లు కూడా ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా సమ్మర్‌లో పైనాపిల్ తీసుకుంటే ఏయే లాభాలున్నాయో తెలుసుకోండి.





**పైనాపిల్‌లోని పోషకాలు..** పైనాపిల్‌లో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్, కేలరీలు, విటమిన్ సి, ఎ, కాల్షియం, ఐరన్‌లు తగ్గుతాయి. వీటితో పాటు థయామిన్, రిబోఫ్లేవిన్, విటమిన్ బి6, ఫోలేట్, మెగ్నీషియం, మాంగనీస్, పొటాషియం, బీటా కెరోటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్స్ కలిగి ఉంటాయి. పైనాపిల్‌లోని బ్రోమెలైన్ అనే ఎంజైమ్ కీ రోల్ పోషిస్తుంది.

**బీపి కంట్రోల్..** ఎండాకాలంలో బీపి పెరుగుతుంది. పైనాపిల్‌లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు కంట్రోల్ అవుతుంది. సోడియం కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి, హైబీపి ఉన్నవారికి చాలా మంచిది.



**షుగర్ ఉన్నవారికి..** షుగర్ ఉన్నవారు కూడా పైనాపిల్ తీసుకోవచ్చు. కానీ, పంచదార కలపకుండా తీసుకోవాలి. అయితే, తక్కువగా తీసుకోవాలి. డయాబెటిక్ ఉన్నవారు పైనాపిల్ తీసుకుంటే డీహైడ్రేషన్ తగ్గిస్తుంది. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉండే పైనాపిల్ మితంగా తీసుకుంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్ అవుతాయి. అదే సమయంలో షుగర్ ఉన్నవారు పైనాపిల్ తీసుకుంటే వారు తీసుకునే కార్బోహైడ్రేట్స్‌ని తగ్గించుకోవాలి.

**ఇమ్యూనిటీ..** పైనాపిల్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ఎక్కువగా ఇమ్యూనిటీని పెంచుతుంది. శరీరంలో కణజాల పెరుగుదల, మరమ్మతుకి హెల్ప్ చేస్తుంది. శరీరంలోని పోషకాల సరైన పెరుగుదల, శోషణకి విటమిన్ సి అవసరం. సమ్మర్ ఇన్ఫెక్షన్‌తో పోరాడడానికి శరీరాన్ని బలంగా చేయడానికి వేసవిలో పైనాపిల్ తప్పకుండా తీసుకోవాలి.

**జీర్ణక్రియ..** ఎండాకాలంలో జీర్ణ సమస్యలు పెరుగుతాయి. అయితే, పైనాపిల్ తింటే జీర్ణశక్తి పెరుగుతుంది.ఇందులోని బ్రోమెలైన్ ప్రోటీన్‌ని విచ్ఛిన్నం చేస్తుందని, జీర్ణక్రియలో హెల్ప్ చేస్తుందని చెబుతారు. ఇది ప్రోటీన్‌ని విచ్ఛిన్నం చేయడానికి కూడా సాయపడుతుంది. ఫైబర్, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**చర్మ సమస్యలు..** పైనాపిల్‌లోని పోషకాల వల్ల చర్మ సమస్యలు ద ూ ర మ వు తా యి . మొటిమలు, దద్దుర్ల వంటి దూరమవుతాయి. మచ్చలు కూడా తగ్గుతాయి. పైనాపిల్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇందులోని విటమిన్ సి కొల్లాజెన్ మెరుగ్గా చేసి చర్మం దెబ్బతినకుండా చేస్తుంది.



**జుట్టుకి..** పైనాపిల్‌లోని విటమిన్ సి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ వ్యాధులని దూరం చేస్తాయి. విటమిన్ సి జుట్టుని మృదువుగా చేస్తుంది. పైనాపిల్‌లో విటమిన్ సి జుట్టుని మెరిసేలా చేస్తుంది. ఎంజైమ్స్ హెయిర్‌ఫోలికల్స్‌ని బలంగా చేసే పోషకాలు ఉంటాయి. ఇన్ని లాభాలున్నాయి. కాబట్టి, ఆరోగ్యం, అందాన్ని కాపాడుకునేందుకు పైనాపిల్ తీసుకోండి.



# ట్రాఫిక్ చక్రబంధంలో మైలవరం

## ఆర్ అండ్ బి ప్రధాన రహదారులను ఆక్రమించిన వ్యాపారస్తులు

● మైలవరం టౌన్ లో వ్యాపారస్థులకు పార్కింగ్ స్థలాలుగా మారిన నూజివీడు, తిరువూరు, పోస్టాఫీస్ రోడ్లు ● నూజివీడు,తిరువూరు రోడ్డులో ఆటోలు పార్కింగ్ ● చోద్యం చూస్తున్న పంచాయితీ, రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు ● ట్రాఫిక్ చక్రబంధం నుంచి తమను కాపాడాలంటున్న మైలవరం టౌన్ ప్రజలు






**మైలవరం,మే 22 (వార్తాప్రభ) :** నియోజకవర్గ కేంద్రమైన మైలవరం టౌన్ ట్రాఫిక్ చక్రబంధంలో నుంచి బయట పడటంలేదు.ప్రధాన రహదారులు ఆక్రమణకు గురికావడం, దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో టౌన్ వాసులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది వ్యాపారస్తు లు రహదారులను ఆక్రమించి నెలవారి, రోజువారి చొప్పున ఇతర చిరు వ్యాపార స్తులకు అద్దెకు ఇస్తున్నారు. మరికొంత మంది కిరాణా షాపుల వాళ్లు నిత్యవసర వస్తువులను రోడ్డుపైనే పెడుతున్నారు.దుకాణాలకు,చిరు వ్యాపారస్తుల వద్దకు వచ్చే వినియోగదా రులు తమ వాహనాలను రహదారిపైనే పార్కింగ్ చేస్తున్నారు.దీంతో టౌన్ లో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.రహదా రులకు ఆనుకొని కమర్షియల్ కాంప్లెక్సు నిర్మించిన కాంప్లెక్స్ ల యజమానులు పార్కింగ్ స్థలాలు చూపించాలన్న నిబంధనను ఉల్లంఘిస్తున్నారు.ఏ ఒక్కరూ కూడా నిబంధనలు పాటించక పోగా కంప్లెక్స్ లకు ముందున్న డ్రైనేజీ లను,రహదారులను సైతం ఆక్రమించి చిరు వ్యాపారస్తులకు అద్దెకిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీలను ఓపెన్ గా ఉంచకుండా వాటిపై కాంక్రీటు దిమ్మలు పేర్చి ఆ డ్రైనేజీలను పూర్తిగా ఆక్రమించి చిరు వ్యాపారులకు రూ.5 వేలు నుంచి రూ.10 వేల వరకు అద్దె కు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.ఇలా డ్రైనేజీలను మూసి ఉంచడం వల్ల చెత్తా చెదారంతో కూడిన మురుగు రోజులు, నెలలు,సంవత్సరాల తరబడి నిల్వ ఉండటంతో డ్రైనేజీలు కంపు కొడుతు న్నాయని స్థానికులు గగ్గోలు పెడుతు న్నారు.మూసి ఉన్న డ్రైనేజీలలో పూడిక తీయక పోవడంతో వర్షం కురిసినప్పుడు డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగు మొ త్తం రోడ్ల పైకి వచ్చి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా పంచాయితీ అధికారులుగానీ, రెవిన్యూ అధికారులుగానీ, పోలీరులు కానీ పట్టించుకోకపోవడంపై స్థానిక పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దుకాణాల ముందు రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారిందంటు న్నారు.రోడ్ల పైనే కొబ్బరి బొండాలు, కూరగాయల షాపులు, స్వీట్ బండ్లు, పూల కొట్లు, పానీపూరి, నూడిల్స్, టిఫిన్ బండ్లు పెట్టుకున్న చిరువ్యాపార స్తులు డ్రైనేజీ స్థలాలకు నెలవారి, రోజువారి అద్దెలు చెల్లించడం విశేషం. కిరాణా షాపులు, ఐరన్, ప్లాస్టిక్ వ్యాపారస్తులు రహదారులను ఆక్రమించి ట్రాఫిక్ సమస్యకు కారణమ వుతున్నారు.మరోవైపు నూజివీడు రోడ్డులో, ఆర్ టి సి బస్ స్టాండ్ ఎదురు గా ఆటోలను గంటల తరబడి రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నా పోలీసులు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నా రు.ఇప్పటికైనా సంబంధిత శాఖా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమను ట్రాఫిక్ చక్రబంధం నుంచి కాపాడాలని మైలవరం టౌన్ ప్రజలు కోరుతున్నారు.

# 'దేవరలో నా పాత్ర ఎలా ఉంటుందంటే?'.. జాన్వీ కపూర్ కామెంట్స్




వార్తాప్రభ సినిమా..

జూ ఎన్టీఆర్‌తో జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'దేవర'. ఈ చిత్రంలో తన పాత్ర ఎలా ఉంటుందనే దానిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది జాన్వీ. ఈ సినిమాలో అవకాశం రావడం తన అదృష్టమంటూ చెప్పుకొచ్చింది.జూ ఎన్టీఆర్-కొరటాల శివ కాంబోలో వస్తున్న 'దేవర' సినిమా కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. సమ్మర్‌కి రిలీజ్ అవ్వాల్సిన దేవర షూటింగ్ ఆలస్యం కారణంగా దసరాకి వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇదే తన తొలి టాలీవుడ్ ప్రాజెక్ట్ కావడం విశేషం. తాజాగా ఈ చిత్రం గురించి రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది జాన్వీ. నా పాత్ర ఇదే "దేవర చిత్రంలో నాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎందుకంటే ఇంత మంచి చిత్రంలో నటించే అవకాశం నాకు కల్పించారు. ఇందులో 'తంగం' అనే పాత్రలో కనిపించబోతున్నాను. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన షూటింగ్ సరదా సరదాగా సాగిపోయింది. మూవీ టీమ్ అంతా సెట్‌లో నాపై ఎంతో ప్రేమగా ఉంటారు. ఒక్కోసారి సినిమాపై వారి ప్యాషన్ చూసి నాకు ఆశ్చర్యం కలుగుతుంది. ఓవరాల్‌గా దేవర చాలా విభిన్నమైన కథ. ఆడియన్స్‌కి మంచి అనుభూతిని ఇస్తుంది." అంటూ జాన్వీ కపూర్ చెప్పింది. దేవరను సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. మొత్తం రెండు భాగాలుగా దేవర రిలీజ్ కాబోతుంది. తొలి పార్ట్ అక్టోబర్ 10న రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ రోల్‌లో నటిస్తుండటం విశేషం. అలానే ఈ సినిమాలో హీరో శ్రీకాంత్ కూడా ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఇటీవల ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ ఫియర్ సాంగ్‌కి విశేషమైన స్పందన వచ్చింది. అనిరుధ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. త్వరలోనే రెండో సాంగ్‌ను కూడా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. వీలైనంత త్వరగా చిత్రాన్ని పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. దేవరతో పాటు ఎన్టీఆర్ చేతిలో వార్ 2, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ కూడా ఉంది. వార్ 2 షూటింగ్ ఇప్పటికే మొదలుకాగా ప్రశాంత్ నీల్ చిత్రం ఆగస్టులో మొదలుకానుంది. మరోవైపు జాన్వీ కపూర్ రీసెంట్‌గా 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' అనే సినిమాలో నటించి మెప్పించింది. దేవరతో పాటు రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో వస్తున్న చిత్రంలో కూడా జాన్వీ నటిస్తుంది. ఈ రెండు ప్రాజెక్టులతో పాటు టాలీవుడ్‌లో మరిన్ని కొత్త కథలను జాన్వీ వింటుంది. వీలైనంత త్వరగా మరో ప్రాజెక్టు కూడా అనౌన్స్ చేసే అవకాశం ఉంది.

# రేవ్ పార్టీలో పాల్గొన్న వాళ్లను రేవు పెట్టేయాలి: కరాటే కల్యాణి



మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నుంచి హేమను తప్పిస్తామని వెల్లడి తప్పు చేస్తే ఆడ, మగ తేడా చూడబోమన్న కరాటే కల్యాణి ఎంజాయ్ చేయాలంటే ఫ్యామిలితో కలిసి వెళ్లాలంటూ హితవు రేవ్ పార్టీలు పెట్టే వారిని, వాటిలో పాల్గొనే వారిని రేవు పెట్టి ఉతికేయాలని కరాటే కల్యాణి సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రేవ్ పార్టీలో నటి హేమ పాల్గొందనే విషయంపై కల్యాణి స్పందించారు. హేమ ఆ పార్టీలో పాల్గొందని తేలితే మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేస్తామని ఆమె స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఆడవాళ్లయినా, మగవాళ్లయినా ఒకటేనని, వదిలిపెట్టేదిలేదని తేల్చిచెప్పారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, దానికి ఫలితం అనుభవించాల్సిందేనని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా కరాటే కల్యాణి చెప్పుకొచ్చారు. పార్టీల పేరుతో డ్రగ్స్ తీసుకుంటూ విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న వారిపై కల్యాణి మండిపడ్డారు. ఈ పార్టీల వల్ల ఒక్కరు తప్పుచేసినా మొత్తం ఇండస్ట్రీకి చెడ్డపేరు వస్తోందని, మన సంస్కృతి నాశనం అవుతోందని కల్యాణి వాపోయారు. రూ.50 లక్షలు పెట్టి రేవ్ పార్టీలు చేసుకోవడం అవసరమా అని ప్రశ్నించారు. ఎంజాయ్ చేయాలనుకుంటే కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లి రావాలని సూచించారు. హేమను ఎవరూ ఇరికించలేదని, నోటి దురుసుతనమే ఆమెకు శత్రువని కల్యాణి చెప్పారు. 'హేమక్కా ఇలా అయిపోయావేంటి.. నిన్ను చూస్తే జాలేస్తోంది. ఈ కేసు నుంచి నువ్వు తొందరగా బయటపడాలని కోరుకుంటున్నా' అంటూ కల్యాణి వ్యాఖ్యానించారు.

# సినిమాలో మొత్తం ఆరుగురు హీరోయిన్లు..అదే సర్‌ప్రైజ్: ఆశిష్ రెడ్డి

రొమాంటిక్ హార్రర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'లవ్ మీ' సినిమా మే 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా గురించి ఇంట్రెస్టింగ్ విశేషాలు చెప్పాడు హీరో ఆశిష్. ఈ చిత్రంలో వైష్ణవి కాకుండా మరో ఐదుగురు హీరోయిన్లు ఉన్నారని సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఆశిష్- వైష్ణవి చైతన్య జంటగా నటించిన రొమాంటిక్ హార్రర్ థ్రిల్లర్ 'లవ్ మీ'. హీరో ఒక దెయ్యంతో ప్రేమలో పడటమే ఈ సినిమా స్టోరీ లైన్. ఇప్పటికే రిలీజ్ చేసిన లవ్ మీ ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ట్రైలర్‌లో చూపించిన దెయ్యం పాత్రలో ఎవరు నటించారా అనేది మాత్రం మూవీ టీమ్ సస్పెన్స్‌గా ఉంచింది. తాజాగా ఇదే విషయంపై ఇంటర్వ్యూలో ప్రశ్నించగా ఆశిష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. దెయ్యంతో కలిపి "సినిమాలో ఐదుగురు హీరోయిన్లున్నారు. మేము ఇప్పటి వరకు ఈ విషయం ఎక్కడా ప్రస్తావించలేదు. సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్‌ని థియేటర్లో ప్రేక్షకులు చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాం. వైష్ణవి చైతన్య సినిమాలో మెయిన్ హీరోయిన్. కానీ స్టోరీని ముందుకు తీసుకెళ్లేందుకు మిగిలిన హీరోయిన్ల పాత్రలు సహకరిస్తాయి. ఇక దెయ్యం పాత్రలో నటించిన హీరోయిన్‌ను కూడా కలుపుకుంటే మొత్తం సినిమాలో ఆరుగురు హీరోయిన్లు ఉన్నారు." అంటూ ఆశిష్ చెప్పుకొచ్చాడు. అరుణ్ భీమవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించాడు.

# ఎంవిజి ఆంజనేయులుకు మహానంది జాతీయ పురస్కారం

● పలువురు సాహితీవేత్తల అభినందనలు.. ..



**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** ఒంగోలుకు చెందిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యాన డైట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.వి.జి ఆంజనేయులకు మహానంది జాతీయ పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్రలలో ఈ సాహితీవేదిక విశిష్టమైన సేవలు అందిస్తోంది. తెలుగు వెలుగు సాహితీ ఉత్సవాలు 2024ను పురస్కరించుకుని విద్యారంగంలో ఆంజనేయులు అందించిన విశిష్టమైన సేవలను గుర్తించి అంతే గాకుండా తెలుగుభాష అభివృద్ధికి చేస్తున్న తోడ్పాటుకు గాను పురస్కారాలను అందజేసినట్లు సాహితీ వేదిక జాతీయ ఛైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డా॥ అప్పనపల్లి భాస్కరాచార్యులు తెలిపారు. పురస్కారాన్ని అందుకున్న ఆంజనేయులును త్రిభాషా కవి హనుమంతు రామచంద్రం, సాహితీ ప్రోత్సాహకులు జన్ను చిరంజీవిరావు, ఫ్రెండ్స్ ప్రోగ్రెస్సివ్ ఫ్రంట్ కన్వీనర్ డిఆర్‌బి ప్రసాద్, ఉపాధ్యాయులు మోకా మాధవరావు, వాసవీ క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్‌బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు వివి రాఘవాచారి, డా॥ కొడాలి సోమసుందరరావు, డా॥ బండారు శ్యాంకుమార్ తదితరులు అభినందించారు.

# శాంతి వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం

● శ్రీ కృష్ణ యాదవ సేవాసంఘం నిర్వహణ లో.. ..



**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ముసిబోయిన వెంకటేశ్వరరావు 7 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు రాధాకృష్ణ, శివ నాగేశ్వరీల సహకారంతో శాంతి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ అన్నసమారాధన నిర్వహించిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ధర్మకర్త కంతేటీ హరిబాబు, యాదవ సంఘ నాయకులు జాజుల తాతారావు మరియు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# భార్య పై హత్యాయత్నం చేసిన ప్రబుద్ధుడు



**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** అనుమానం పెనుభూతమై గుడివాడలో కట్టుకున్న భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు ఒక ప్రబుద్ధుడు. జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న మరిదు నాగరాజుకు.. భార్య దుర్గాదేవి పై అనుమానంతో తరచూ గొడవలకు దిగుతూ ఉండేవాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం విడాకులు ఇవ్వాలంటూ భార్యతో ఘర్షణకు దిగిన నాగరాజు.. కత్తితో భార్యను పొడుస్తూ హత్య చేసేందుకు ప్రయత్నించాడు. భార్య కేకలతో అప్రమత్తమైన ఇరుగు పొరుగు వారు నాగరాజు వద్ద కత్తిని దేహశుద్ధి చేయడంతో అతను పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన దుర్గాదేవి ను 108 వాహనం ద్వారా హుటా హుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించగా.. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసిన గుడివాడ రూరల్ పోలీసులు నాగరాజు కోసం దర్యాప్తు చేపట్టారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ ఫిట్ జోన్ జిమ్ లిఫ్టర్ల ప్రతిభ

● 10 పతకాలతో సత్తా చాటిన లిఫ్టర్లు..



**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన తిరువూరులో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ లిఫ్టర్లు ప్రతిభ చూపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్, మాస్టర్స్ విభాగాల్లో జరిగిన పోటీల్లో గుడివాడ ఫీట్ జోన్ జిమ్ లిఫ్టర్లు అద్భుత ప్రతిభ చూపారు. బాలికల సబ్ జూనియర్స్ టీ.వెన్నెల 105 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 95 కిలోల బరువు నెత్తి రిత్విజ సిల్వర్ మెడల్, బాలుర విభాగంలో 140 కిలోల బరువు నెత్తి ఎన్.మోహన్ గోల్డ్ మెడల్ సాధించారు. జూనియర్ విభాగంలో 95 కిలోల బరువు నెత్తి వివేకానంద గోల్డ్ మెడల్, 90 కిలోల బరువు నెత్తి రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే సీనియర్ కేటగిరిలో మణికంఠ 430 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్ ఎల్ షేరిల్ సిల్వర్ మెడల్ గెలుపొందారు. మాస్టర్స్ విభాగంలో 215 కిలోల బరువు నెత్తి గంటా సురేష్ గోల్డ్ మెడల్, 93 కిలోల శరీర బరువు కేటగిరిలో పి. రవికుమార్ 320 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 96 కిలోల శరీర బరువు కేటగిరీలో వెంకటేశ్వరరావు 190 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్ సాధించారు. పతక గ్రహీతలను ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారేళ్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సైదా, ఐఎంఏ నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ మలిరెడ్డి రవి లు అభినందించారు. పదేళ్ల వయసు ఉన్నవారి నుండి 60 ఏళ్ల వయసు ఉన్న వారి వరకు ఫిట్ జోన్ జిమ్ లో ఉచిత పవర్ లిఫ్టింగ్ శిక్షణ ఇస్తామని కోచ్ మహమ్మద్ సైదా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు, పలువురు లిఫ్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో వార్షిక ట్రైనింగ్ క్యాంపు -I



**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో వార్షిక ట్రైనింగ్ క్యాంపు -I, 17 మే నుండి 26 మే 2024 వరకు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఎన్.సి.సి. క్యాంపుల ద్వారా క్యాడేట్స్ లో క్రమ శిక్షణ మరియు జాతీయ భావం పెంపొందుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు తెలియజేసారు. ఎన్.సి.సి. క్యాంపులో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 7 కళాశాలు నుండి 207 ఎన్.సి.సి. క్యాడేట్స్ (111 విద్యార్థులు, 96 విద్యార్థినులు) 8 పాటశాలలు నుండి 211 ఎన్.సి.సి. క్యాడేట్స్ (114 విద్యార్థులు, 97 విద్యార్థినులు) మొత్తం 418 విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయ్యారు. ఎన్.సి.సి. కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్. సబ్యాసచిడాష్ ఆదేశాలు మేరకు 16 (ఆంధ్ర) బెటాలియన్ ఎన్.సి.సి. క్యాంపు కమాండెంట్ కల్నల్. సన్నార్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి. క్యాడేట్స్ కు డ్రిల్, ఫైరింగ్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ శిబిరం మన కళాశాలలో జరగడం అభినందనీయమని కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్ తెలియజేసారు. ఈ శిక్షణా శిబిరంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, కళాశాల చీఫ్ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి ఎం.డి. సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పరస సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమం




**గుడివాడ,మే 22 (వార్తాప్రభ) :** స్థానిక సుందరయ్య భవన్ లో కామ్రేడ్ పరస సత్యనారాయణ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు. చిత్రపటానికి ఆర్టీసీ రిటైర్డ్ వై వి సుబ్బారావు పూలమాల వేసినారు, గుంటూరు జిల్లా సత్తెనపల్లె తాలూకాలో జన్మించిన పరస సత్యనారాయణ జీవితాంతం కార్మిక వర్గం కోసం పని చేశారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో రాష్ట్రంలో ఎమ్మెల్యేలు రాజీ నామా చేసిన దానిలో 70 మందిలో సత్యనారాయణ కూడా ఒకరన్నారు. సింగరేణి ఉద్యోగులు పరిచయం అవడంతో అక్కడ పర్వతాలు సింగరేణిలో క్లర్కుగా పనిచేస్తున్న పార్టీపై నిషేధం కొనసాగుతున్న కాలంలో కూడా రహస్యంగా కొత్తగూడెం కొచ్చి పనిచేశారు, వరంగల్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది, జైలు నుండి తప్పించుకోవడానికి పరస నిరంతరం ఆలోచించేవారు, సింగరేణి కాలరీ యూనియన్ లో పనిచేస్తూనే పార్టీ నిర్మాణంకు పూర్తి కాలం కార్యకర్తకు రావాలని కోరినప్పుడు పరిశోధన ఉద్యోగానికి రాజీనామా చేశారు. విప్లవమే వృత్తిగా భావించి తన ఉద్యమ ప్రస్తావనాన్ని కొనసాగించారు. ఆయన జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని అందరూ పనిచేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, రజిని, గోపాల్, ఆదిలక్ష్మి, యేసయ్య, వీరమ్మ, ప్రభుదాస్, కేశవరావు, సమీర్, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, టి అప్పలనాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188